నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
మంగళవారం | 10 ఫిబ్రవరి 2026 | పేజీలు 8


సీఎం నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా సోమవారం ఎయిర్‌పోర్టులో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు.

## దూకుడు పెంచిన
# ఏసిబి

ప్రభుత్వ శాఖల్లో పాతుకుపోయిన అవినీతిని ఏరిపారేయాలనే లక్ష్యంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దూకుడు పెంచారు. ఫిర్యాదుల ఆధారంగా, నిఘా సమాచారంతో దాడులు చేస్తూ.. అవినీతిపై ఉక్కుపాదం మోపుతోంది. ఒకటికి మరొకటి వరుసగా జరుగుతున్న దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. తాజాగా సోమవారం కొత్తపట్నం మండలం కే.పల్లెపాలెం పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ సంపత్ కుమార్ రూ. 55 వేలు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఏసీబీ అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. దీంతో అధికార వర్గాలలో కలకలం రేగింది.



### అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు

### రూ.55 వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కిన పీడీఓ సంపత్‌కుమార్


### జిల్లాలో వరుసదాడులతో అధికార వర్గాల్లో ఉలిక్కిపాటు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

జిల్లాలో అవినీతి పై ఏసీబీ ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవల దర్శి మున్సిపల్ కమిషనర్ యడల మహేశ్వర రావు నివాసం, కార్యాలయంపై ఏసీబీ దాడులు జరిగాయి. ఈ సోదాల్లో సుమారు 9 కిలోల వెండి, 729 గ్రాముల బంగారం, రూ. లక్షల రూపాయల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సంఘటన మరవక ముందే ఈ నెల 6 వ తేదీ ఒంగోలులోని మైన్స్ అండ్ జియాలజీ డిపార్ట్‌మెంట్‌లో సర్వేయర్ గా పనిచేస్తున్న షేక్ అబ్దుల్ ఆసిఫ్ ఆస్తులపై ఏసీబీ దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో సుమారు రూ. 6 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించారు. ఇప్పుడు తాజాగా సోమవారం కొత్తపట్నం మండలంలోని కే.పల్లెపాలెం పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సంపత్ కుమార్ రూ.55,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

ఇలా ఒకదాని తర్వాత ఒకటిగా జరుగుతున్న ఆకస్మిక దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. లంచాల మత్తులో మునిగిపోయిన

మిగతా 8లో



### ఏపిలో ప్రతిపాదిత రక్షణ ప్రాజెక్టుల
## అభివృద్ధికి చొరవ చూపాలి

**కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరిన ఎంపీలు మాగుంట, లావు శ్రీకృష్ణదేవరాయలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం ఢిల్లీలో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, రక్షణ తయారీ రంగాలకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చొరవ చూపి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని వినతి ద్వారా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, దేశ రక్షణ బలోపేతానికి ఈ ప్రాజెక్టులు అత్యంత కీలకమన్నారు. రాష్ట్రంలో ప్రతిపాదిత దొనకొండలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్ స్థాపన, నెల్లూరులో ఉత్కర్ష అల్యూమినియం ధాతు నిగమ్ లిమిటెడ్ (యుఏడిఎన్ఎల్) అల్యూమినియం అలాయ్ ప్లాంట్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్ళాలని, అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎమ్ సిఎ) లైట్ తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, విశాఖపట్నం సమీపంలో నౌకాదళ పరికరాలు, ఆయుధాల పరీక్షా కేంద్రం వంటివి చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ మంజూరు, రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన తయారీ హబ్‌లను కలుపుతూ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, స్వదేశీ రక్షణ ఉత్పత్తిని ప్రోత్సహించడం, రాష్ట్రంలో ఏరోస్పేస్ రక్షణ తయారీ హబ్‌ల అభివృద్ధి, ఇందులో ఐఐటి తిరుపతిలో డిఆర్డిఓ ఇండస్ట్రీ–అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపన, సాధారణ ఆయుధ నిల్వ విధానం రూపకల్పనలో చొరవ చూపాలన్నారు. ఈ ప్రాజెక్టులకు త్వరిత ఆమోదాలు లభిస్తే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల సాధనకు తోడ్పడటంతో పాటు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి, దేశ రక్షణ స్వావలంబనకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

# మీకు ఎలాంటి ఇబ్బంది రానివ్వను

### త్వరలో డ్రైన్లు, రోడ్లు, కాలువలు నిర్మిస్తాం
### తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం
### 37వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ నగరవాసులకు సూచించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ పరిధిలోని సుజాతనగర్ 1వ లైన్ నుండి 10వ లైన్ వరకు సోనియాగాంధీ నగర్లలో ఎమ్మెల్యే దామచర్ల పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. ప్రధానంగా కాలవలు, రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ నగరం మొత్తం త్రాగునీరు పథకానికి నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. అప్పుడు రోడ్లు మరలా కొత్తగా వేయాల్సి వస్తుంది కాబట్టి పూర్తి పైప్ లైన్లు అయ్యాక రోడ్లు మొత్తం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంబంధిత విభాగాలు, శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిరక్షించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో కొన్నిచోట్ల తాగునీటి పైపులైన్లు వుండటం గమనించి ఉండకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి కలుషితానికి అవకాశం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇటువంటి సమస్యలు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే బయటపడతాయని, మున్సిపల్ అధికారులు ప్రతి రోజు ఉదయం కాలనీల్లో పర్యటించాలని

మిగతా 8లో

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు: కలెక్టర్

### సీఎం చంద్రబాబు ప్రత్యేక కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



ఒంగోలు, మేజర్ న్యూస్ : జిల్లాలో తాగు నీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ముఖ్యంగా సురక్షితమైన నీటిని అందుబాటులో ఉంచడంపై దృష్టి పెట్టామన్నారు. సోమవారం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, అన్ని శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కాన్ఫరెన్స్ జరిగింది. ప్రకాశం భవనం నుంచి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుతో కలిసి

మిగతా 8లో

## బీసీ-2 హాస్టల్‌లో జేసి, ఎమ్మెల్యే ఉగ్ర ఆకస్మిక తనిఖీ

### బోగస్ రిజిస్టర్ నమోదు చేసిన సిబ్బందిపై ఆగ్రహం
### 23 మంది విద్యార్థులుండగా 75 పేర్లు నమోదు



8 లో...

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# మేడూరికి కవిరాజు త్రిపురనేని రామస్వామి జాతీయ పురస్కారం



సూర్యప్రతినిధి, బాపట్ల

భారత హేతువాద సంఘం అధ్యక్షులు, హేతువాది పత్రిక ఎడిటర్, ఇంకొల్లు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ అధ్యక్షులు మేడూరి సత్యనారాయణ కు గుంటూరు కవిరాజు త్రిపురనేని రామస్వామి సాహితీ సమితి వారు కవిరాజు త్రిపురనేని రామస్వామి జాతీయ అవార్డు ప్రకటించారు. ఈ నెల 13న గుంటూరు లోని రాయపాటి వేంకట రంగారావు విద్యా కళాశాల సమావేశ మందిరంలో ఈ అవార్డును అందించనున్నారు. అవార్డుతో పాటు మెమెంటో మరియు 50 వేల నగదు అందించను న్నారు. మేడూరి చేసిన సేవలకు ఈ అవార్డును అం దించను న్నారు. మేడూరి గత 30 సంవత్సరా లుగా హేతువాద మానవవాద ఉద్యమంలో బాధ్యతాయుత క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. ఉపాన్యాసకులుగా, రచయితగా 1995 నుంచి భారత హేతువాద సంఘానికి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. "హేతువాది " మాస పత్రిక లో 330 వ్యాసాలను రచించారు. హేతువాదం, మానవవాదం, అంశాల మీద ఇప్పటికి 72 పుస్తకాలను రచించారు. వీటిల్లో 63 పుస్తకాలను రావిపూడి వెంకటాద్రి స్థాపించిన హేమా పబ్లికేషన్స్, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్, ఇంకొల్లు ప్రచురించాయి. హేతువాద భావాలు, మానవవాద భావాలు, జీవోత్పత్తి – జీవపరిణామం – మానవ పరిణామం, నియంతృత్వం – స్వేచ్ఛ, మత తత్వం, హేతువాదం – మానవవాదం, వైజ్ఞానిక దృక్పథం – సత్యాన్వేషణ, వైజ్ఞానిక విప్లవం – తాత్విక ఫలితాలు, పరాధీన మనస్తత్వం , భావ విప్లవ యోధులు, పిల్లల పెంపకం లాంటి పలు హేతువాద మానవవాద గ్రంథాలను రచించారు. మేడూరి సత్యనారాయణ కు కవిరాజు త్రిపురనేని రామస్వామి జాతీయ అవార్డ్ ప్రదానం చేస్తున్న సందర్భంగా భారత హేతువాద సంఘ ట్రెజరర్ షేక్ బాబు, ఏ.పి. హేతువాద సంఘ అధ్యక్షులు కరణం రవీంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, బాపట్ల హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి కాకి రాజశేఖర్, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ట్రెజరర్ నల్లమోతు రాధాకృష్ణ, అమరావతి హేతువాద సంఘ అధ్యక్ష కార్యదర్శులు రేజేటి వెంకటేశ్వర్లు, కళ్యాణం చంద్రశేఖర్, జి. పర్వతయ్య తదితర హేతువాదులు, మానవవాదులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



## విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కొడవలివారిపాలెం జడ్పీ హైస్కూల్ నందు సోమవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యం లో 16 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దగ్గుబాడు పిహెచ్సి ఆప్తాలమిక్ ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు, కే మాధవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు విద్యార్థులకు కళ్ళజోళ్ళను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## దేవాదాయ భూములు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

పిట్లవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో గల దేవాదాయ శాఖకు సంబంధించిన దేవాలయాలకు మొత్తం 475. 58 ఎకరాల భూమి కలదని అందులో ఆన్లైన్లో397.20 నమోదు కాబడిందని మిగిలిన78.38 ఎకరాల భూమిని ఆన్లైన్లో నమోదు చేయమని కోరుతూ పిట్లవానిపాలెం మండల తహసిల్దార్ వారికి ఈరోజు గ్రీవెన్స్ సందర్భంగా ఎండోమెంట్ స్టాఫ్ కొండ వీటి శ్రీనివాసరావు, నాగుల శ్రీనివాసరావు లతో కలిసి లెటర్ ఇవ్వడం జరిగి ందని దేవాదాయ శాఖ మండల ఇన్చార్జి జి నరసింహమూర్తి తెలియపరి చారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ తరఫున ఇచ్చిన లెటర్ పరిశీలించిన మీదట మండలంలో గల వివిధ దేవస్థానములకు సంబంధించి వాటికి ఉన్న సమస్యలు త్వరితగతిన పరిష్కరించి ఆన్లైన్లో అడంగల్ నందునమోదు చేయి ంచడానికి తన వంతు కృషి చేయగలనని, ఈ విషయంలో మండలంలో గల గ్రామాధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని మండల తహసి ల్దారు డి వెంకటేశ్వర్లురావు తెలియపరిచారని ఈవో తెలియపరిచారు.



## మహనీయుల చిత్రాల బహుకరణ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలంలోని స్థానిక విజయనగర కాలనీ గ్రామ సచివాలయానికి సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ (బాబుజీ), యస్. ఆర్ శంకరన్ మహనీయుల చిత్రాలను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు వెంకటేశ్వర్లు సామాజిక దృక్ప థంతో బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో నిర్వహి ంచిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు మాట్లాడుతూ, పేదలు, బడుగు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఈ మహనీయులు రూపొందించిన చట్టా లు, శాసనాలు, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. మాజీ వైస్ ఎంపీపీ దుడ్డు భాస్కరరావు, ఎమ్మెల్సీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, ఎంఆర్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మందురు రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే గ్రామ సచివాలయ సిబ్బంది ఉసురుపాటి సుబ్బారావు, యుగంధర్, సుష్మా, యమున తదితరులు హాజరయ్యారు.

## రెవెన్యూ క్లినిక్‌కు ఒక అర్జీ



చిన్నగంజాం, మేజర్ న్యూస్: చిన్నగంజాం తహసి ల్దార్ కార్యాల యంలో ప్రతి సోమవారం నిర్వహించే రెవెన్యూ క్లినిక్ కు ఒక అర్జీ వచ్చిందని తహసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు తెలియజేశారు. ఈ ఒక్క దరఖాస్తు సర్వే కొరకు చేసుకున్న దరఖాస్తుగా ఆయన తెలియజేశారు. ఈ దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ధనలక్ష్మి,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

## విద్యుత్తు షార్టు సర్క్యూట్‌తో పశువుల సావిడి దగ్ధం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువుల సావిడి మరియు నాలుగు గేదలకు తీవ్ర గాయాలు అయిన సంఘటన మండలంలోని అముదాల పల్లి పంచాయతీ కొమరవోలు గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు, బాధి తులు తెలిపిన వివరాల ప్రకారం కొమర వోలు గ్రామానికి చెందిన యార్లగడ్డ బిక్షాలు కు చెందిన పశువుల సావిడి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైంది. నాలుగు పశువులకు నిప్పంటుకొని తీవ్రమైన గాయాలు అయ్యాయి విషయం తెలుసుకున్న జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య సంఘటన ప్రదేశానికి వెళ్లి పరిశీ లిం చి ప్రమాదం జరిగిన కారణాలు అడిగి తెలు సుకున్నారు. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ టిడి పి నేత శివప్రసాద్ ఆదేశాల మేరకు జడ్పి టిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మరియు మం డల తెలుగు యువత అధ్యక్షులు పందర బోయి న శ్రీనివాసరావు సంయుక్తంగా కలిసి బాధ్యత కుటుంబ సభ్యులకు 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నిజాంపట్నం పశువైద్య అధికారి షేక్ కరిముల్లా గాయపడిన పశువులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నర్రా కృష్ణా, వీఆర్వో నాగలక్ష్మి, టిడిపి నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 14,15 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో స్వర్గీయ పులికొండ రాధాకృష్ణ గుప్తా,కొసన సుబ్బారావు(ఎన్ డి ఎస్) మెమోరియల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ ఇన్విటేషన్ పోటీలు ఈనెల14,15 తేదీలలో జరుగుతాయని వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు.స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం నుంచి ప్రారంభమయ్యే ఈ పోటీలు ఫ్లడ్ లైట్స్ కాంతులతో పగలు,రాత్రి నిర్వహించబడతాయన్నారు.పోటీలకు ముఖ్య అతిథిగా జాతీయ అర్జున మరియు ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇండియన్ వాలీబాల్ కోచ్ అరికపూడి రమణారావు విచ్చేస్తున్నట్లు వారు తెలిపారు.పోటీలలో విజేతలైన వారికి మొదటి బహుమతి గా రూ 25000 లు,రెండవ బహు మతి రూ 20,000 లు,మూడవ బహుమతి రూ 15000 లు,నాలుగవ బహుమతి రూ 10000 లు అందిస్తారని,ఇవి కాక క్రీడా ప్రతిభ కనపరిచిన నలుగురు క్రీడాకారులకు నగదు బహుమతులు ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు.ప్రారంభం రోజు కృష్ణ..గుంటూరు జిల్లాల మహిళచే వాలీబాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఉదయం 9 గంటలకు నిర్వహిస్తారని వారు తెలి పారు.ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు పులి కొండ మల్లికార్జునరావు,కార్యనిర్వాహక అధ్యక్షు లు అల్లాబక్షు,కన్వీనర్ కరింశెట్టి సుబ్బారావు, కార్యదర్శి వంగర శేషగిరిరావు,షేక్ కరీముల్లా, గార్లాల వెంకటేశ్వరరావు,గల్లా వెంకట శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివ రాత్రి పండుగను పు రస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు 68వ సప్తాహ్ని క మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసిం హబాబు,ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ పలువురు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మండ పారాధనలో గణపతిపూజ, పుణ్యహవచనం, పంచగవ్యప్రాసన, ఋత్విగ్వరణం, కళశస్థాపన, రక్షాబంధనం, నవగ్రహ మండపారాధన, అగ్నిప్రతిష్ఠాపన చేశారు అనం తరం దేవస్థానం ప్రధాన అర్చకు లు యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యం లో వేదపండితులు గణపతి, లక్ష్మీగణపతి, మహానా రాయణ, దత్తాత్రేయ, మహమృ త్యుంజయ హోమ పూజలు నిర్వ హించి తదుపరి మేళతాళాలతో లఘు పూర్ణాహుతి నిర్వహించి స్వామివారికి మహానై వేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేసి మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభి ంచారు. అదేవిధంగా సాయంత్రం ఉభయ దాతలు పామూరు వాస్తవ్యులు గుత్తి వెంకట రాజా, బుజ్జమ్మ దంపతులు కుమారుడు అనిల్ కుమార్, లక్ష్మీయశశ్విని అధ్వర్యంలో పల్లకీసేవ గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు.




## వైసిపి నేత చంద్రసేన మృతి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దళిత నాయకుడు మైల చంద్రసేన (57)ఆదివారం సాయంత్రం మృతి చెందారు. మండలం లోని జంపని గ్రామానికి చెందిన చంద్రసేన దళిత నాయకు డుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా ఈ ప్రాంతంలో గుర్తింపు పొందారు. వివాహం చేసుకో కుండా ఉద్యమకారునిగా అనేక దళిత ఉద్యమాలలో పాల్గొని తనదై న శైలిలో గుర్తింపు తెచ్చుకున్నారు.అనారోగ్య కారణా లతో ఆదివారం సాయంత్రం మృతి చెందగా విషయం తెలుసుకు న్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు, చంద్ర సేన మృతదేహాన్ని సందర్శించిన నివాళులర్పించా రు. ఆయనతోపాటు పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.



## పర్చూరు గ్రీవెన్స్‌లో రెండు అర్జీలు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు తాసిల్దార్ కార్యాల యంలో రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని పర్చూరు తాసిల్దార్ పి బ్రహ్మయ్య నిర్వహించారు భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్లు నిర్వహిస్తుందని తెలిపారు. నేడు నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ లో మొత్తం రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వాటిని చట్టపరిధిలో సమస్య పరిష్కారమని వివరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్నిస్ క్రీడాకారులకు అభినందనలు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: నరసరావుపేట ఆఫీసర్స్ క్లబ్ వారు ఐదు జిల్లాలలో ఉన్న టెన్నిస్ క్లబ్ క్రీడాకారుల ఇన్విటేషన్ టోర్నమె ంట్ను నిర్వహించారు. ఏజ్ గ్రూప్స్ గా విభజించి సింగల్ డబుల్స్‌గా విభజించి పోటీలు నిర్వహించారు. గిద్దలూరు రిక్రియేషన్ క్లబ్ లాన్ టెన్నిస్ క్రీడాకారులు 45 ప్లస్‌లో రంగయ్య, పార్ట్నర్ శివ 55 ప్లస్‌లో మురళి, సత్యనారాయణ 65 ప్లస్ కోటయ్య గౌడ్, డాక్టర్ రత్తయ్య (చిలకలూరి పేట) 65 ఏజ్ గ్రూపులో మొదటి రౌండులో 6–2 స్కోరుతో గెలిచి రెండవ రౌండ్లో 6–2 గెలిచి ఫైనల్లో గుంటూరు నార్త్ క్లబ్ పివి రావు, సత్యనారాయణతో ఆడి 6–3 స్కోరుతో రన్నర్స్‌గా నిలిచారు. గిద్దలూరు రిక్రియేషన్ టెన్నిస్ క్లబ్ ట్రెజరర్ త్రిమూర్తి రెడ్డి, గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారులందరూ అభినందనలు తెలియజేశారు.



## ఊట్ల నాగేశ్వరరావును పరామర్శించిన అశోక్‌కుమార్

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు తండ్రి ఊట్ల సుబ్బారావు గత నెల 30వ తేదీన మృతి చెందగా సోమవారం జరిగిన సుబ్బారావు దశదినకర్మకు అద్దంకి వైసీపీ ఇంచార్జ్ చింతలపూడి అశోక్‌కుమార్ హాజరై ఊట్ల సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఊట్ల నాగేశ్వరరావు ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అద్దంకి పట్టణ వైసిపి అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి అద్దంకి మండలం వైసీపీ కన్వీనర్ గుజ్జుల జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు నాగుబోతు రామాంజనేయులు దివికోలు సుబ్బారావు రాణి రాజ్ హోటల్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అట్లా చిన్నవెంకటరెడ్డిని పరామర్శించిన ప్రముఖులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి తండ్రి రామిరెడ్డి ఇటీవల మృతిచెందగా వినుకొండ మండలం విఠం రాజుపల్లెలో జరిగిన అట్లారామి రెడ్డి దశదినకర్మకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు వినుకొండ శాసనసభ్యులు రాష్ట్ర విప్ జీవి ఆంజనేయులు బాచిన చెంచు గరటయ్య కడియాల లలిత సాగర్ కడియాల రమేష్ సంతమాగులూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్న బోయిన గురు యాదవ్ తదితరులు అట్లా చిన్న వెంకటరెడ్డిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## మాజీ సైనికుల నూతన కమిటీ ఎన్నిక



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కాస్మోపాలిటిన్ క్లబ్ నందు సోమవారం మాజీ సైనికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షునిగా వింగ్ కమాండర్ కొండలరావు, ఉపాధ్యక్షునిగా కె. వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శిగా ఓ.సత్యనారాయణ, జి.ప్రతాపరెడ్డి, కోశాధికారిగా చెన్నకేశవులు, కో-ఆర్డినేట్ సభ్యునిగా ఆర్.రమేష్, సాంస్కృతిక సభ్యునిగా కోమటిగుంట్ల బాబురావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ బి.కొండలరావు, ఆనందరావు, జి.సుదర్శన్, పివిఆర్ రెడ్డి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొండలరావు మాట్లాడుతూ దేశ సేవలో ప్రాణాలకు తెగించి పనిచేసిన మాజీ సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందాల్సిన ఫలాలు సకాలంలో అందేలా కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పరిశీలన



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్‌లో 1.22కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పనులను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పేదలకు వైద్యం అందాలనే ఉద్దేశ్యముతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు స్థాపించడం జరిగిందన్నారు. ఇంకా అసంపూర్తిగా ఉన్నటువంటి భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమానాలను పాటిస్తూ త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్స్‌కు సూచించారు. వార్డులు, లేబారేటరీ, రిసెప్షన్ గదులు నిర్మాణ ప్రమాణాల ప్రకారం ఉండాలని సరైన డ్రైనేజి వ్యవస్థ నిరంతర నీటి సరఫరా, వైద్య వ్యర్థాల నిర్వహణకు ఏర్పాట్లు, వికలాంగులకు రోగులకు వీలుగా ర్యాశీపులుతో ఉండాలని మున్సిపల్ అధికారులను అదేశించారు.మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ నూతన భవన మౌళిక సదుపాయాలను నిర్మాణ మంజూరైన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ ప్రియర్ష నంద, అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, ఆరోగ్య, మున్సిపల్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెంలో గ్రామపెద్దల అమానుషం

### గ్రామ బహిష్కరణపై 'మీకోసం'లో ఫిర్యాదు




ఒంగోలు, మేజర్‌న్యూస్: కులాంతర వివాహం చేసుకున్న ప్రేమజంటను ఊరి నుంచి బహిష్కరించాలని గ్రామపెద్దలు నిర్ణయించారు. అమ్మాయి మాల, అబ్బాయి గౌడ్ కులస్తుడు కావడంతో అబ్బాయి తరపు గ్రామస్తులు జీర్ణించుకోలేకపోయారు. అబ్బాయి తల్లిదండ్రులకు ఇష్టం ఉన్నప్పటికీ గ్రామ పెద్దలు అంగీకరించలేదు. గ్రామ గుడి వద్ద పంచాయితీ పెట్టి గ్రామ బహిష్కరణ తప్పదని నిర్ణయించారు. దీంతో జిల్లా పోలీసు 'మీకోసం'లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య ఆధ్వర్యంలో రాజుపాలెం బాధిత కుటుంబం ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... సాత్విక (మాల) కొత్తపట్నం మండల పరిధిలోని సంకువారికుంట నివాసి. రాఖేష్ (గౌడ) అదే మండలంలోని రాజుపాలెం గ్రామ నివాసి. ఇరువురు కులాంతర ప్రేమ వివాహం చేసుకుని ఆరు నెలలుగా అబ్బాయి స్వగ్రామంలో నివాసం ఉంటున్నారు. అబ్బాయి తల్లిదండ్రులకు ఇష్టమే కానీ గ్రామ పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు అదే కుటుంబంలోని తోడు కోడలు, తండ్రి సూటిపోటి మాటలతో హింసించడం మొదలు పెట్టారు. దీంతో ఇంటి కుల వివక్షత గ్రామ రచ్చకెక్కింది. ఈనెల 7న శనివారం రాజుపాలెంలో కుల పెద్దలు కులస్తులందరిని ఏకం చేసి పంచాయితీ పెట్టి ఊరి నుంచి బహిష్కరించాలని నిర్ణయానికి వచ్చారు. అమ్మాయికి వరసకు పెదనాన్న, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్యకు విషయం తెలియడంతో మీకోసంలో ఫిర్యాదు చేయించారు. పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరిగలేదని ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామ బహిష్కరణ చేయాలనే నెపంతో ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## యుటిఎఫ్ సంక్షేమ సంఘం చెక్కును శ్రీనివాస్ కుటుంబానికి అందజేత

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని పోతవం ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బలుమూరు శ్రీనివాస్ శనివారం మృతి చెందాడు. యు.టి.ఎఫ్ సంఘంలో ఏక సభ్యుడిగా ఉంటూ సంఘం అభివృద్ధికి అవిరళ కృషి చేశారు. సంఘం నియమ నిబంధనలకు కట్టు బడి పని చేసి జీవిత పర్యంతం విద్యార్థుల అభివృద్ధికి, నిరంతరం పని చేసేవారని జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను కొనియాడారు. ఆయన మృతి యూటీఎఫ్ సంఘానికి తీరని లోటని అన్నారు. సంఘంలో కుటుంబ సంక్షేమ సభ్యునిగా ఎన్నో కుటుంబాలకు భరోసానిచ్చారు. అండగా ఉన్నారు అని జిల్లా కార్యదర్శి టి.రాజశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ విజయ్ కుమార్, జడ్పీ హెచ్‌ఎస్ పోతవరం ప్రధానోపాధ్యాయులు నర్రా వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు సహాధ్యక్షులు ఎస్.ఏడుకొండలు, కోశాధికారి జె.రవి కుమార్, జిల్లా కౌన్సిలర్ జి.ప్రసాద్, కార్యదర్శి కె.విజయ్ భాస్కర్, సీనియర్ సంగ బాధ్యులు అట్లూరి రామారావు, బి.రామాంజనేయులు, పి.ఆదిశేషయ్య పాల్గొన్నారు.

# పొగాకు కూలీలతో ప్రయాణిస్తున్న ఆటోబోల్తా

### ఐదుగురు మహిళలకు గాయాలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పేర్నమిట్ట నుండి సంతనూతలపాడు వైపు పొగాకు గ్రేడింగ్ పనులకు వెళ్తున్న మహిళా కూలీలతో ప్రయాణిస్తున్న ఆటో సోమవారం ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో సంతనూతలపాడు లోని ఒంగోలు-కర్నూల్ రహదారిలో గల శ్రీ అయ్యప్ప ఇండియన్ గ్యాస్ కంపెనీ సమీపంలో ఆటో బోల్తా పడగా ఐదుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన మహిళలను వెనువెంటనే సంతనూతలపాడు పోలీసులు స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయినది. ఎదురుగా వాహనం వస్తుండటంతో ఆటో డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. అయితే మహిళ కూలీలకు ఎలాంటి ప్రాణహాని జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే సంతనూతలపాడు ఎస్ఐ అజయ్ బాబు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని పరామర్శించి వెంటనే రెండు అంబులెన్సులను రప్పించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.

## శ్రీనివాసులుకి ఎన్‌టిఆర్ నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పావులూరి శ్రీనివాసులు గుండె పోటుతో హఠాత్తుగా మరణించాడు. ఆయన మృతదేహానికి మండలపార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ పావులూరి శ్రీనివాసులు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఒంగోలు పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి వెంకట సుబ్బయ్య, దేవిరెడ్డి రాజారెడ్డి, బూసి కోటిరెడ్డి కేతిరెడ్డి, లింగంగుంట్ల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్నేహహస్తం అన్నదానం



కనిగిరి, మేజర్‌న్యూస్:స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి కల్పించారు .ప్రభుత్వ వైద్యశాలలోని రోగులు, వారి బంధువులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, నిరాశ్రయులు, మతిస్థిమితం లేని వృద్ధులు వంటి వారికి అన్నదానం చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే రోగులు, పేద ప్రజలకు మా వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సేవా కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శంకర్, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్, కిషోర్ బాబు, మెర్లిన్ తదితరులు పాల్గొన్నారు.



# గాయపడిన కార్యకర్తకు దద్దాల పరామర్శ

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యకర్త కొత్తకోట తిరుపాలు ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి కాలు విరిగి శస్త్రచికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. గాయపడిన తిరుపాలును ధైర్యపరిచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రూ.10,000 ఆర్థిక సహాయం అందించి పార్టీ మీతోనే ఉంది అపదలో ఎప్పుడూ అండగా నిలుస్తాం అంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయం చేస్తామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలవడమే వైఎస్సార్‌సీపీ సంప్రదాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్‌పీ నేతలు గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, ఎలిక అచ్చయ్య, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పుట్లూరి రవీంద్రారెడ్డి, తేలుకుట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# మేకల బిక్షం సన్మాన మహోత్సవంలో గొట్టిపాటి లక్ష్మీ దంపతులు






దొనకొండ, మేజర్‌న్యూస్: ఈరోజు సాయంత్రం దొనకొండ టౌన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.సి. కమిషన్ మెంబర్ శ్రీ మేకల బిక్షం (దాసు) గారి సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ – కడియాల లలిత్ సాగర్ గార్లు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన శ్రీ మేకల బిక్షం (దాసు) గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ఐతీ. గొట్టిపాటి లక్ష్మీ. సామాజిక న్యాయం, దళితుల హక్కుల పరిరక్షణ దిశగా వారి సేవలు మరింత ఫలప్రదంగా కొనసాగాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమం లో దర్శి చావీజ చైర్మన్ దారం నాగవేణి–సుబ్బారావు, దొనకొండ, దొనకొండ సర్పంచ్ గ్రేస్ మెన్, దర్శి మండలాల టిడిపి అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మారెళ్ల వెంకటేశ్వర్లు, మండల ప్రధానకార్యదర్శి పురుషోత్తం సత్యానందం, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కమిటీ మెంబెర్స్ నూనె విజయకుమారి, కాట్రాజు నాగరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, టిడిపి నాయకులు కామేపల్లి చెంచయ్య, నియోజకవర్గ ంఎ సెల్ అధ్యక్షులు పరిశుద్ధరావు, తెల్లయ్య, రాష్ట్ర ంఎ సెల్ కార్యదర్శి ప్రతాప్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, క్లస్టర్లు, నీటిసంగం అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, ఏఎంసి డైరెక్టర్లు, టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.



## భరద్వాజ మాస్టర్‌కి ప్రత్యేక పూజలు

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: ఆచార ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ కి ఒంగోలు షిరిడి సాయి కల్చరల్ మిషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భరద్వాజ మాస్టర్ షిరిడీలో బ్రహ్మానుభూతి పొందిన రోజు సందర్భంగా ఆలయ అర్చకులు విశేష పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి మంగళకరంగా హారతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు భరద్వాజ మాస్టర్ అభిషేకాని కనులారా వీక్షించి తరించారు.



## ప్రపంచ కప్ విజేతకు అభినందనలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.ప్రపంచ కప్ విజేత అనురాధ రెడ్డిని ఎస్ ఏ ఏ పి చైర్మన్ రవీనాయుడు అభినందించి సత్కరించారు.ఢిల్లీలో జరిగిన రెండవ షూటింగ్ బాల్ ప్రపంచ కప్ పోటీలలో భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి, అద్భుత ప్రదర్శనతో బంగారు పతకం సాధించిన బాపట్ల జిల్లా క్రీడాకారిణి అనురాధరెడ్డి రవీనాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రవీనాయుడు ఆమెను సాదరంగా ఆహ్వానించి, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి బాపట్ల ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటినందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి ,చీరాల శ్రీనివాస్ రెడ్డి ,బాపట్ల జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ చీరాల నిర్మల తదితరులు పాల్గొన్నారు.




## లడ్డు ప్రసాదంపై దుష్ప్రచారం మానుకోవాలి: కరణం వెంకటేష్‌బాబు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో సోమవారం చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై కూటమి నేతలు అవాస్తవలు ప్రచారం చేస్తున్నారని, ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు. కూటమి నేతలు లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారం మానుకొని, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని సూచించారు.అయితే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, చీరాల నియోజకవర్గంలో కూటమి శ్రేణులు అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు మానుకొని, నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉంచాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్1లో విజయం సాధించిన శృతిని సన్మానించిన దామచర్ల



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బేతాళ శ్రీనివాసులు కుమార్తె బేతాళ శృతి గ్రూప్ వన్‌లో విజయం సాధించడంతో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కొత్తపట్నం లోని బేతాళ శృతి ఇంటి వద్ద తనను సోమవారం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం మహిళలం దరికీ స్ఫూర్తిదాయకంగా ఉండాలని అలాగే ప్రతి విద్యార్థిని ఉన్నతమైన చదువులు చదివి గ్రామానికి, మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేశారు. ఆమెను హుడా చైర్మన్ షేక్ రియాజ్ సన్మానించడం జరిగింది. మరియు అనేకమంది ప్రముఖులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఒంగోలు టిడిపి ప్రజా అధ్యక్షులు బండారు మదన్, మండల అధ్యక్షులు ద్వారపాకల శ్రీను, మండల నాయకులు తిరుపతి, యువ నాయకులు పిన్ని దేవప్రసాద్, మాజీ ఎంపిటిసి జాలరాం, సింగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నరసం సంఘం ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక





ఒంగోలు కల్చరల్, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ అధ్యక్షతన ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీలో నరసం కార్యాలయంలో సోమవారం నరసం సభ్యుల సాధారణ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో గత ఏడాది జరిగిన కార్యక్రమాల సమీక్ష,త్వరలో మార్చి 29 ఆదివారం విజయనగరంలో జరగనున్న నరసం ఉత్తరాంధ్ర రచయిత్రుల సదస్సు గురించి చర్చ జరిగింది. ఈ సమావేశంలో నరసం ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక కూడా జరిగింది. నరసం ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షురాలుగా పరాంకుశం కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా గంధవళ్ళ పద్మజ, కోశాధికారిగా కనమర్లపూడి సావిత్రి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, రాష్ట్ర కోశాధికారి బీరం అరుణ, ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షురాలు వి.ఝాన్సీదుర్గ, జిల్లా ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి, రాష్ట్ర గౌరవసలహాదారు డాక్టర్ నూనె అంకమ్మరావు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు తమ అభినందనలు తెలియజేశారు.

## అక్షర విద్యావేదికపై నేడు ఉగ్ర, శ్రీకాంత్

- ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ రాక వేడుకలకు రాష్ట్రస్థాయి ప్రాధాన్యం
- అక్షర విద్యా సంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు



పామూరు, మేజర్‌న్యూస్: అక్షర విద్యా సంస్థల 17వ వార్షికోత్సవ వేడుకలు నేడు పట్టణంలో ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక స్థానాల్లో ఉన్న ఇద్దరు ప్రముఖుల రాకతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతు ఒడగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కుప్పం అభివృద్ధి సాధికార సంస్థ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారని అక్షర విద్యా సంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు తెలిపారు. అక్షర విద్యా సంస్థల 17వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నేడు పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యా రంగంలో అక్షర విద్యా సంస్థలు కొనసాగిస్తున్న సేవలు, విద్యార్థుల ప్రగతి, సంస్థల ప్రస్థానాన్ని గుర్తు చేసేలా ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒకే వేదికపై ఎమ్మెల్యే స్థాయిలో ప్రజా నాయకత్వాన్ని ప్రతినిధ్యం వహిస్తున్న ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రభుత్వ విప్‌గా రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కంచర్ల శ్రీకాంత్ పాల్గొనడం ఈ వార్షికోత్సవానికి ప్రతిష్టను తీసుకురా నుందని తెలిపారు. విద్యా సంస్థల విద్యా ర్థిని విద్యా ర్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఒకసారి విద్యా సంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు పిలుపునిచ్చారు.

## ఫోక్సో కేసు నమోదు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం గమండ్ల పాలెం గ్రామానికి చెందిన విస్తారపు ప్రమోద్ 30 సంవత్సరాలు పై ఫోక్సు కేసు నమోదు చేయటం జరిగిందని కొత్తపట్నం ఎస్సై వి.సుధాకర్ తెలియజేశారు. వివరాల్లోకెళ్తే తాత రాధా ఫిర్యాదు మేరకు తన కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. రెండవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై విస్తారపు ప్రమోద్ అసభ్య కరంగా ప్రవర్తించడంతో కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.



## స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్ న్యూస్: చీరాల మండలం పేరాల సెయింట్ ఆన్స్ స్కూల్ సమీపంలో గల క్రిస్టియన్ స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. 19 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు,ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, స్థానిక వార్డు కౌన్సిలర్ సత్యానందం, వివిధ కౌన్సిలర్లు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెట్టిచాకిరి రహిత బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దుదాం: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

వేట్టి చాకిరి నిర్మూలన చట్టం అమల్లోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా బాండెడ్ లేబర్ విజిలన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ కార్మిక శాఖ షాడోస్ డి బి ఆర్ సి ఎస్ఎఫ్ఐ ఆర్ డి స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వేట్టి చాకిరి ఒక అమానుష సామాజిక దురాచారమని, దీనిని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం 1976లో వేట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు. చట్టం అమలులోకి వచ్చి ఐదు దశాబ్దాలు గడిచాయని ఈ సందర్భంగా బాపట్ల జిల్లాను వెట్టిచాకిరి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ప్రతిన పునాలనీ పిలుపునిచ్చారు. జిల్లా కార్మిక శాఖ ఏసీఎల్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు గౌరవంగా, స్వేచ్ఛతో జీవించే హక్కు రాజ్యాంగంకల్పించిందని, వేట్టి చాకిరి చట్టవిరుద్ధమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘన అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, షాడోస్ ప్రతినిధులు రాజా సల్మాన్ , భాగ్య లక్ష్మీ , అలేఖ్య డి బి ఆర్ సి ప్రతిని ధులు శ్రీలత , భగవాన్ దాస్, ఎస్ఎఫ్ఐ ఆర్ డి ప్రతిని ధులు కిశోర్ , తిరపతి రావు సుజని తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిని వీడి 32 కుటుంబాలు టిడిపిలో చేరిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేటకు చెందిన 32కుటుంబాలు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో వైసిపిని వీడి టిడిపిలో చేరారు. సోమవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే టిడిపిలో చేరినవారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ

**కండువాలు వేసి స్వాగతించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సుపరిపాలన అదే విధంగా రాష్ట్రాభివృద్ధికి ప్రజా సంక్షేమానికి చేస్తున్న కృషికి టిడిపిలో చేరుతున్నట్లు టిడిపి అభివృద్ధికి కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి సూచించి అభినందించారు. ఎమ్మెల్యే ఉగ్రనర సింహారెడ్డి, మండలానికి చెందిన టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.


# నిర్ణీత గడువులో అర్జీలను పరిష్కరించాలి

- జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి అధికారులకు ఆదేశం
- 'మీకోసం'లో 513 అర్జీలు స్వీకరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు నిర్ణీత గడువులోపు నాణ్యతతో పరిష్కారాన్ని చూపాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, కళావతి, విజయ జ్యోతి, మాధురిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో మొత్తం 513 వినతులు రాగా అందులో రెవెన్యూ సంబంధిత అంశాలపై 358 వినతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిడిపి 2047 లక్ష్యాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం






సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర జీడిపి, 2047 లక్ష్యాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసారు. సోమవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్లతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు కీలక సూచన చేశారు. ఆదాయర్జన శాఖలు, 10 సూత్రాల యాక్షన్ ప్రణాళిక సమీక్ష, ఈజీ అఫ్ డూయింగ్ బిజినెస్‌తో సహ ఏపీలో శాంతిభద్రతలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలోని ఎర్రగొండపాలెం మండలం పాలుట్ల తండాలోని 600 గృహాలకు సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని తెలిపారు. అదే విధంగా యర్రగొండ పాలెం నుంచి 40 కిలోమీటర్లు దూరం అడవిలో ఉన్న ఈ గ్రామానికి గ్రావెల్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. దీని సాధ్య సాధ్యాలపై పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు. మార్కాపురం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఎంహెచ్‌వో టి.వాణిశ్రీ, మైనింగ్ ఏజీ పోలిరెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఏడి జెన్నెమ్మ, విద్యుత్ శాఖ ఈఈ నాగేశ్వరావు, డ్వామా పీడీ నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్మింగ్ పోటీల్లో సీతారామయ్య ప్రతిభ

### అభినందనలు తెలిపిన జేసి కల్పనాకుమారి

ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడలో ఈ నెల 8వ తేదీన ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన 26వ కృష్ణారివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీల్లో గెలుపు సాధించిన ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం, తిమ్మసముద్రం గ్రామానికి చెందిన 72సంవత్సరాలు కలిగిన కొత్ర సీతారామయ్యను జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని కొత్ర సీతారామయ్య కలసి తను సాధించిన పతకాలను చూపించగా ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొత్ర సీతారామయ్య ను ప్రత్యేకంగా అభినందించారు. 2026 జనవరి మాసంలో మహారాష్ట్ర రాష్ట్రం నాసిక్‌లో జరిగిన 5 వేల మీటర్ల నడక పోటీల్లో పతకం సాధించడం జరిగిందని సీతారామయ్య ఈ సందర్భంగా తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా బెల్లంకొండ విజయలక్ష్మి



పొదిలి, మేజర్‌న్యూస్; భారతీయ జనతా పార్టీ మహిళామోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఇందులో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త బెల్లంకొండ విజయలక్ష్మి ని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె నియామకంపై జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, బీజేపీ నేతలు మరియు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా సాధికారతకు పార్టీ బలోపేతానికి ఆమె నియామకం ఎంతో దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

## పూణేలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదిన వేడుకలు




సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే,ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్య క్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుక లను ఆదివారం రాత్రి పూణే మహానగరం లో మండలానికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభిమానులు సీనియర్ నాయకులు గూడంశెట్టి రవికుమార్, ఆర్.కె.వలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడంశెట్టి రవికుమార్, ఆర్.కె.వలి, కామనబోయిన శ్రీనివాసులు బ్రదర్స్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.



# కనులవిందుగా శ్రీవేణుగోపాలుని రథోత్సవం

- కిక్కిరిసిన వీధులు - పులకించిన భక్తులు
- గోవింద నామస్మరణతో మారుమోగిన తర్లుపాడు మాడవీధులు
- పటిష్ట బందోబస్తు నిర్వహించిన కనిగిరి డిఎస్పీ సాయిఈశ్వర్, యశ్వంత్
- రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి
- స్వామి వారిని దర్శించుకున్న జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్, యక్కలి కాశీ విశ్వనాథ్



తర్లుపాడు,మేజర్‌న్యూస్: స్థానిక,శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి సోమవారం సాయంత్రం అశేష భక్తజన సంద్రం నడుమ స్వామి వారి ఉత్సవ విగ్రహాలు ఒకవైపు రుక్మి నమ్మ మరొకవైపు సత్యభామ తోరథంపై కొలువు తీరివిహరించారు, ఉభయదాతలు మండల అధికారులు కనిగిరి డిఎస్, పిపిసాయి,ఈశ్వర్ యస్వంత్, తహసీల్దార్ యూ కేకే కిషోర్, కుమార్, విద్యుత్ డిఈ నాగేశ్వరరావు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదమంత్రోచ్చరణ నడుమ భాజా భజంత్రీలతో భక్తులు రథంపైకి ఉత్సవమూర్తులను భక్తులు అందజేశారు. అనంతరం ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ఆణువంశిక ధర్మకర్తల జవ్వాజి విజయభాస్కర రావు పచ్చ జెండా ఊపి రథోత్సవంను ప్రారంభించారు. యువకులు రథంను లాగుచుండగా, వేలాది మంది భక్తులు మాడవీధులకు ఇరువైపులా నిల్చొని రథోత్సవంను కన్నులారా తిలకిం చారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్, శ్రీశైలం వాసవి సత్రం సభ్యులు పోలేపల్లి జనార్దన్, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సుబ్బారెడ్డి, కశెట్టి జగన్, టిడిపి యువనాయకులు కందుల రోహిత్‌రెడ్డి, జనసేన మండల నాయకులు వెలుగుకాశీ రావు, టిడిపి నాయకులు రావిబాషా పతిరెడ్డి, ఈర్లవెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ నేత్రుత్వంలోపొదిలి సిఐ రాజేష్ ఆధ్వర్యంలో ఎస్ఐబ్రాహ్మానాయుడు పర్యవేక్షణలో ఐదుగురు ఎస్ఐలు జి.కోటయ్య, యం.నాయక్, బి.శ్రీకాంత్, 80 మంది సిబ్బంది తో పటిష్ట బందోబస్తూ నిర్వహించారు రథోత్సవం అనంతరం దర్శి డియస్‌పి, పొదిలి సిఐ, తర్లుపాడు ఎస్ఐని ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆణువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు, స్వామివారినిదర్శించుకున్నారు అనంతరం శేష వస్త్రాలతో పూలమాలతో సత్కరించారు. తర్లుపాడులో రథోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తర్లుపాడు టిడిపి, పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వైసిపీ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో పాటకచేరి నిర్వహించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# మార్కెట్‌లోకి గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కీటక నాశిని 'టకాయ్' విడుదల

ఒంగోలు, మేజర్‌న్యూస్: గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కీటక నాశిని 'టకాయ్'ని విడుదల చేసింది. భారత్‌లోని ప్రముఖ వైవిధ్యభరితమైన అగ్రి, బిజినెస్ సంస్థల్లో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయ్‌ని మార్కెట్‌లోకి వదిలారు. జపాన్‌కు చెందిన ఐఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాప్రిన్ టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనిని నాట్లు వేసిన 15-30 రోజుల తర్వాత ఒకసారి, మళ్లీ 40-60 రోజుల తర్వాత 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుంది. మొక్క జొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ మరియు చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉంది. గోద్రేజ్ ఆగ్రోవెట్ ఎండీ, సీఈఓ సునీల్ కటారియా మాట్లాడుతూ భారతీయ వరి రైతు విజయం అనేది సమర్థవంతమైన తెగుళ్ల నివారణపైనే ఆధారపడి ఉంటుంది. టకాయ్ ద్వారా మేము వరి రైతులకు తమ పంటలను తెగుళ్ల నుండి రక్షించుకునేలా చేయడమే కాకుండా, వేగవంతమైన నియంత్రణను, సుదీర్ఘ కాలం పాటు పని చేసే పరిష్కారాన్ని అందిస్తున్నామని తెలిపారు. తద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, రైతు అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ద్వారా మరింత ఉత్పాదకత కలిగిన, స్థితిస్థాపకత గల, స్థిరమైన వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి కంపెనీ కృషి చేస్తోందన్నారు.







## ఏపీవో కార్యాలయం వద్ద సీపీఐ, రైతు సంఘం నాయకుల ధర్నా

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలని కోరుతూ సోమవారం స్థానిక ఏపీవో కార్యాలయం వద్ద సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ధాకాల పుల్లయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోషఫ్ లు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గ్రామీణ కష్టజీవుల బతుకులకు ఎంతో మేలు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఒక చారిత్రక సందిగ్ధంలో పడేసిందని విమర్శించారు. బకాయపడిన ఉపాధి హామీ నిధులను వెంటనే కూలీల ఖాతాల్లో జమ చేయాలని, రెండు వందల పనిదినాలు కల్పించాలని, అవసరమైనన్ని పనులు చేపట్టాలని ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. అనంతరం ఏపీవో గురువరకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎం.కొండయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమాఖ్య, ఏపీ రైతు సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణస్వామి పల్లకీసేవ, గ్రామోత్సవం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు మొదటిరోజు సోమవారం శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామివార్ల పల్లకీసేవ, గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదాతలు గుత్తి వెంకటరాజా, బుజ్జమ్మ దంపతులు కుటుంబ సభ్యులు దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసిన పల్లకీలో స్వామివార్లను ప్రతిష్టించి అనంతరం దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ అధ్వర్యంలో ఉభయదాతలచే అర్చకులు యం.ప్రసాదు శర్మ పూజలుచేసి పల్లకీసేవ నిర్వహించి అనంతరం మేళతాళాలు బాణసంచా పేలుళ్లతో మిట్టపాలెం, కోవిలంపాడు గ్రామాల్లో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదాతలు గుత్తివెంకటరాజా బుజ్జమ్మ దంపతులను దేవస్థానం స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ నరసింహబాబు, ధర్మకర్త చినఆదినారాయణ, ఉభయదాతలు గుత్తివెంకటరాజా దంపతులు, పంచాయతీ ప్రముఖులు అమడసాని బాలకేశవరెడ్డి, పి.నారాయణరావు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**- ఎమర్జెన్సీ విభాగంలో పనిచేసేవారికి ఆరోగ్య భద్రత అవసరం**
**- రక్తదాన శిబిరం గోడ పత్రికను ఆవిష్కరించిన ఈఈ ఉమాకాంత్**

పామూరు, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్నవారికి నిండు ప్రాణం కాపాడే రక్తదానం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని విద్యుత్ శాఖ కనిగిరి ఈఈ ఆర్. ఉమాకాంత్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం (ఏపీఈఈయూ) యూనియన్ స్థాపించి ఈనెల 12న నాటికి 76 సంవత్సరాల పూర్తి చేసుకొని 77వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విద్యుత్ ఉద్యోగుల కోసం ఈ నెల 12న ఒంగోలు యూనియన్ కార్యాలయ ఆవరణంలో ఉచిత రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఒంగోలు ప్రాంతీయ శాఖ అధ్యక్షుడు సిహెచ్ హరికృష్ణ, కార్యదర్శి ఆర్.సంజీవరావు ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను సోమవారం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కార్యాలయ ప్రాంగణంలో కార్యనిర్వాహక ఇంజనీర్ ఆర్.ఉమాకాంత్, సునీల్, డిఈ కృష్ణారెడ్డి, డివిజన్ పరిధిలోని సహాయ ఇంజనీర్లు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని సహాయ ఇంజనీర్లు, డివిజన్ అధ్యక్షుడు ఎల్ఎస్ఎస్ అనిల్ కుమార్, ఎస్కే అజీమ్, కేవీ రమణయ్య, బి. నరసింహారావు, మధుబాబు, వై. రవి, షాన్వాస్ తదితరులు పాల్గొన్నారు.

## నందనవనంలో ఉచిత పశు వైద్య శిబిరం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం రైతు సేవ కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ పశు గంగా అభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకల్ ఆధ్వర్యంలో మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనను మార్కాపురం జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కె.రాఘవయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పశు గంగ అభివృద్ధి సంస్థ వారు లేక దూడల ప్రదర్శన ప్రాముఖ్యత లింగ నిర్ధారిత వీర్య నాళికల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశుపోసకులకు మినరల్ బ్లాక్ లివర్ టానిక్ తదితర మందులు పంపిణీ చేయడం జరిగింది 54 లేగ దూడలకు పరీక్షలు నిర్వహించి వాటిలో నాణ్యమైన మూడు దూడల రైతులకు బహుమతులు అందజేయడం జరిగింది. ప్రతి రైతులందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి, ఒంగోలు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, హనుమంతునిపాడు, కనిగిరి, సిఎస్‌పురం అసిస్టెంట్ డైరెక్టర్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్, పశువైద్యాధికారులు రాజశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్, సాహెబ్, మున్ని, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు పచ్చున ఖతీజ, ఏహెచ్ఏలు దొడ్డ నాగేశ్వరరావు, రసూల్, గోపాలమిత్ర నాసరయ్య, ఎర్రయ్యలు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలే పునాది



పామూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నా పార్టీ పునర్నిర్మాణం జరగాలన్నా గ్రామ కమిటీలే కీలకమని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి పంచాయతీలోని భూమిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ కమిటీల ఏర్పాటు కోసం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్సీపి అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో గ్రామ కమిటీతో పాటు మరో ఏడు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. 2029 విజయమే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలుపెట్టాలని జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే దిశగా పార్టీ శ్రేణులు కదలాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, పుట్లూరి రవీంద్రారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, ఎలిక అచ్చయ్య, తేలుకుట్ల శ్రీను, బడే తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తయారు చేయాలి

**- డిఎల్‌డిఓ కె.శ్రీనివాసులు రెడ్డి -**



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వర్ణ గ్రామా లుగా తీర్చిదిద్దెందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డిఎల్‌డిఓ కె.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సోమవారం ఏరువారిపల్లి గ్రామ పంచా యితీని ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ కాల్స్ గురించి ప్రజలకు సీఆర్పీలు ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. టాక్స్, నాన్-టాక్స్ వసూళ్లను 95.97శాతం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసి రెండు రోజులలో 100శాతం పూర్తి చేయాలన్నారు. స్వర్ణ పంచాయతీ మొబైల్ యాప్ ద్వారా మాత్రమే వసూళ్లు చేయాలని సూచించారు. హరిత రాయబారులకు పెండింగ్ ఉన్న జీతాలు చెల్లించాలని పిడిఓను ఆదేశించారు. గ్రామ సచివాలయం పరిధి లో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిని సమీక్ష చేసి 956కి 399 మాత్రమే చేసారని తక్షణమే 100శాతం పూర్తి చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృధి అధికారి వేల్పుల రవి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## వలసలు ఆపాలంటే 200 రోజులు పని ఇవ్వాలి

### వీబీజీ రామ్‌జీ చట్టం రద్దు చేయాలి

పామూరు, మేజర్‌న్యూస్: ఉపాధి కూలీలకు నష్టం చేసే వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఉపాధి హామీ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఏపీవో మాలాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించి వలసలను ఆపాలి అన్నారు. పని అడిగిన ప్రతి ఒక్కరికీ 200 రోజులు పనిదినాలు ఇవ్వాలని రోజు కూలి రూ.700 చెల్లించాలన్నారు. వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరిగితే వడ్డీతో చెల్లించాలన్నారు. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని కోరారు. ఉపాధి హామీలో యంత్రాలు కాంట్రాక్టర్లను నిషేధించాలన్నారు. 100 రోజుల పని పూర్తిచేసుకున్న ప్రతి కూలీకి పథకంలో చూపిన విధంగా పనిముట్లు ఇవ్వాలి అన్నారు. పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ఎండాకాలంలో మజ్జిగ సరఫరా తప్పనిసరిగా కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. వడదెబ్బపాలైతే కోలుకునే వరకు ఉపాధి వేతనాలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు పాలపర్తి మస్తాన్‌రావు, వజ్రాల సుబ్బారావు, ఇర్రి రమణారెడ్డి, రాగిపాటి సూరిబాబు, మహేష్, షేక్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన కదిరి పార్థసారథి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్యను మండలం లోని కదిరిబాబురావు విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాం డెంట్ కదిరిపార్థసారథి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో రామచంద్రయ్యను కదిరి పార్థసారథి, కదిరి కృష్ణ కలిసి ఆరోగ్య విషయం అడిగి తెలుసుకుని అదేవిధంగా పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు.



# బాపట్ల జిల్లాను అగ్రగామిగా ఉండేలా అధికారులు పనిచేయాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



అమరావతి సచివాలయము నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో నిర్వహిస్తున్న సమావేశానికి బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ వివిధ శాఖల అధికారులతో మాట్లాడు తూ రాష్ట్ర స్థాయి అభివృద్ధి లో బాపట్ల జిల్లాను అగ్రగామిగా ఉండేలా అధికారులు పనిచేయాలని అధికారులకు సూచించారు. అధికారులు సమిష్టిగా కృషి చేస్తే లక్ష్యాలు సాధ్యమవుతాయన్నారు. రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్‌లో గతంలో 13వ స్థానంలో నుంచి అన్ని శాఖల అధికారుల సమన్వయ కృషి ఫలితంగా 10 లోపు రావడం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా అధికారు లు అందరు సమన్వయంతో పని చేసి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో ఉండేలా అధికారులు సమిష్టిగా కృషి చేస్తే లక్ష్యాలు సాధ్యమవుతాయిని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన, డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్, సిపిఓ.ఏ.ఎస్.రాజు,డి యం & హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ, డి ఈ ఓ.శ్రీనివాస్, డిఆర్డీఏ,స్త్రీ శిశు సంక్షేమ, ద్వామా,గృహ నిర్మాణ సంస్థ, సింగయ్య,రాధమాదవి, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ ఈ.అనంత రాజు, పశుసంవర్ధక శాఖ, జె డి.వేణుగోపాల్, పంచాయతీ రాజ్ ఎస్ ఈ రాజన్ బాబు, బి సి సంక్షేమ శాఖ డి డి శివలీల, సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మి,డి సి హెచ్ ఎస్ పద్మావతి, డి ఎఫ్ ఓ.రవి శంకర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, మార్క్ ఫెడ ఏ డి.కారుణశ్రీ, డి ఐ సి,జి యం,రామకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, డి టి సి.పరందామరెడ్డి,డిప్యూటీ కలెక్టర్ లవన్న,డి యల్ డి ఓ.విజయలక్ష్మి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గిద్దలూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ ఫిర్యాదులను, వినతులను ఎమ్మెల్యేకు విన్నవించారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను అక్కడికక్కడే ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరిష్కరించారు. సమస్యల పరిష్కరించడానికి ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు.



## శివరాత్రికి గాదెకు ఆహ్వానం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఈనెల 15 న శివరాత్రి సందర్భంగా, చిన్నగంజాం మండలం కొత్తపాలెంలోని శ్రీ బాల కోటేశ్వరస్వామి ఆలయము వద్ద నిర్వహించే తిరునాళ్ళ కు పర్చూరు నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర కార్యదర్శి గాదెమధుసూదన్ రెడ్డిని, బాలకోటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు సోమవారం పావులూరు లోని ఆయన నివాసంలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ఆలయ అభివృద్ధి పై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ ఆట్లరాంబాబు, ఆట్ల స్వామి రెడ్డి, ట్రెజరర్ రాజు రామకోటిరెడ్డి, అక్కల నాగరాజు రెడ్డి, రాజు వెంకటేశ్వర్ రెడ్డి, పల్లెబోయిన నారపరెడ్డి, బక్క సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

సూర్యప్రతినిధి, మార్కాపురం




జిల్లాలో ప్రజా సమస్యలను అర్థవంతరంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం మార్కాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లోభూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అదేవిధంగా మిగతా సమస్యలపై కూడా ఎప్పటికప్పుడు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే సమస్యల పరిష్కారాలు ఓ కొలిక్కి వస్తాయన్నారు. సమస్యలపై వచ్చే అర్జీదారులను పదేపదే కార్యాలయాలకు తిప్పకుండా ఉండేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఇన్చార్జి ఆర్డీఓ ఎస్.జాన్సన్, కనిగిరి డిపిఓ డి.బాలాజీ, మార్కాపురం డీపిఓ డి.రవీంద్రారెడ్డి, ఇతర అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి ఎన్నికైన బిఎస్ నారాయణరెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నందున కృష్ణా జిల్లా రెడ్డిగూడెం కు చెందిన మదర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు మల్లాడి ప్రసాదరావు స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు మీద జాతీయ సేవా పురస్కారం 2026కు ఎన్నిక చేయడం జరిగిందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఈ పురస్కారాన్ని 11వ తేదీ విజయవాడలోని ఆడిటోరియం నందు సినీ ప్రముఖుల చేతుల మీదుగా అందుకోవాల్సి ఉంది ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద చేస్తున్న కార్యక్రమాలకు గాను మరో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు మీద అవార్డ్ ఇవ్వాలని భావించి నన్ను 2026 కు ఎన్నిక చేసినందుకు మల్లాడి ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా పలు రకాల సేవలు చేస్తున్నందున అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా పురస్కారం అందిస్తున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు స్నేహితులు గౌరవ పెద్దలు అభినందించారు ఎం.ప్రసాద్ రావుకు బియస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.



## ఆలయ ముఖ మండపం నిర్మాణానికి రూ.1,01,116 విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం దేనువకొండ గ్రామానికి చెందిన అన్నా బత్తిన హనుమంతరావు రూ.1,01,116 విరాళం ను ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడుకు సోమవారం అందించారు. దాత హనుమంతరావు తన తల్లిదండ్రులు వెంకయ్య సుబ్బాయమ్మ, పెద్దమ్మ నారాయణమ్మ జ్ఞాపకార్థం విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన దాతకు స్వామివారి ప్రసాదంతో పాటు శేష వస్త్రాన్ని చిత్రపటాన్ని ఆలయ సహాయ కమిషనర్ అందజేశారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అందరు కలసి కృషి సాగించాలని ఎంపిడిఓ శ్రీదేవి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్డిఏ ఏపిఎమ్ హనుమంతరావు అధ్యక్షతన సోమవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండల స్థాయి అధికారులు, విఓఏలతో అక్షరాంధ్ర నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. అక్షరాంధ్ర డేటా రిజిస్ట్రేషన్, యాప్ ద్వారా హాజరు నమోదు, తరగతుల నిర్వహణ తదితర అంశాలపై వయోజన విద్య పర్యవేక్షకులు వై.చౌడిరెడ్డి వఅవగాహన కల్పించారు. మండలంలోని 14 సచివాలయాల్లో పరిధిలో మొత్తం 4075 మంది నిరక్షరాస్యులను గుర్తించామని వారికి చదువు నేర్పేటందుకు 408 మంది వాలంటరీ టీచర్లను ఎంపిక చేసినట్లు వయోజన విద్య పర్యవేక్షకులు వై. చౌడిరెడ్డి వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం వేళల్లో ఓ గంట పాటు శిక్షణ తరగతులు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అక్షరాంధ్ర యాప్ ద్వారా అభ్యాసకుల హాజరు నమోదు చేయాలని కోరారు. ఎంఈవో ఖాలేషా వలి, డిప్యూటీ ఎంపిడిఓలు జనార్ధన్, బుచ్చిబాబు, ఏఓ తిరుమల రావు, ఏఈలు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, శివరామకృష్ణ, పలువురు విఓఏలు సమావేశంలో పాల్గొన్నారు.




## శ్రీశైలానికి పాదయాత్ర బయలుదేరిన శివస్వాములు

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: అవుల రమేష్ ఆధ్వర్యంలో మాల ధరించిన శివ స్వాములు మహాశివరాత్రి పండగ సందర్భంగా శ్రీశైలానికి సోమవారం పాదయాత్రగా బయలుదేరారు. ఒంగోలు రంగా రాయుడు చెరువు దగ్గర బ్రహ్మంగారి ఆలయంలో ఉపాలయంగా ఉన్న ఏకాంబరేశ్వర స్వామికి శివ స్వాములు శివునికి ప్రీతికరమైన బిల్వదళాలతో శివ అష్టోత్తర పూజలను భక్తిశ్రద్ధలతో మంగళ హారతులు ఇచ్చి ఇరుముడితో స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు సేకరించారు. కుట్టు బోయిన కోటి యాదవ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలగా శివ స్వాములు, విడి స్వాములు కలిసి ప్రతి సంవత్సరం శివరాత్రి పండగకు ఒంగోలు నుండి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి పాదయాత్రగా వెళుతున్నామని ఆయన తెలిపారు.

## సీజ్ చేసిన వాహనాలకు నేడు బహిరంగ వేలం

రేపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు రేపల్లె ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ దివాకర్ సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ రేపల్లె కార్యాలయ ఆధ్వర్యంలో పట్టణ, రూరల్ వివిధ ప్రాంతాలలో ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో జరిపిన దాడుల్లో నిందుతుల నుండి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు, సీజ్ చేసిన వాహనాలను వేలంపాట ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నామన్నారు. వేలంపాటలో పాల్గొని తెలిసినవారి యొక్క గుర్తింపు కార్డుతో వచ్చి ధరావతు రుసుం చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన సూచించారు. అయితే వేలం పాట రద్దు చేయటం గాని వాయిదా వేయడం గానీ పూర్తి అధికారాలు ఎక్సైజ్ శాఖకు చెంది ఉంటాయని ఆయన తెలిపారు.

## నయనమనోహరం శ్రీవారి పుష్పయాగం





బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీ కోన కళాక్షేత్రం లో శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యం లో ఆదివారం సాయంత్రం పుష్ప యాగ శోభా యాత్ర శ్రీ సీతారామ కోలాటసమాజం వారి కోలాటం, భక్త జన సందోహంతో పుర వీధుల్లో సోమవారం వైభవంగా జరిగింది. అనంతరం రాత్రి శ్రీ వారి పుష్పయాగ మహోత్సవం అంగ రంగ వైభవం గా కోలాటం,నాద స్వరం, వేద పారాయణ, నృత్యం,అర్చనలతో సంపూర్ణ శాస్త్రోక్తంగా జరిగింది.నేమలికంటి హనుమతరావు సారధ్యం లో పండిత శ్రీ మాన్ ముత్తేవి శ్రీనివాస శశికాంత్ యాగ్నిక పర్యవేక్షణ లో రొంపిచర్ల కేశవాచార్యులు, పరాశరం రఘురామ్, గోపాలాచార్యులు,కౌండిన్య, సాయి వెంకట్, ప్రసాద్ స్వామి విఖనస మూర్తి, మణికంఠ, బండి రాంబాబు,కృష్ణ గౌడ్ బాలాజీ, అంజిరెడ్డి,నాళం శ్రీను,సుదర్శన్, రాజు, వేలాదిగా భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ పాల్గొన్నారు.



## బాపట్లకు చేరుకున్న సిఐఎస్ఎఫ్ సైకిల్ యాత్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: వందేమాతరం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వెస్టుబెంగాల్ నుంచి కొచ్చిన్ వరకు 28 రోజుల సైకిల్ యాత్ర సోమవారం సాయంత్రం బాపట్ల పట్టణానికి చేరుకుంది వారికి ఆర్డీఓ గ్లోరియా, ఎమ్మార్వో సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి, పుష్పగుచ్ఛం ఇచ్చి వారిని సాదరంగా స్వాగతం పలికారు.సముద్ర తీర ప్రాంత ప్రజలకు తీరప్రాంత భద్రత, మాదకద్రవ్యాల వినియోగం వల్ల నష్టాలపై అవగాహన కల్పిస్తూ సాగింది యాత్ర. కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ గ్లోరియా, ఎమ్మార్వో సలీమా పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదల ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో 89 మందికి రూ 64.11 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యింది. సోమవారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో లబ్దిదారులకు నగదు చెక్కులను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** కలెక్టర్ ఇందులో వీడియో కాన్ఫరెన్స ద్వారా పాల్గొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా వివిధ అంశాలపై అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. దీనిపై కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని తాగునీటి వనరులకు పరీక్షలు నిర్వహించి జియో ట్యాగింగ్ చేశామన్నారు. ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండి త్రాగటానికి అనువుగా లేని వాటిని ప్రజలు వినియోగించకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన మరమ్మతులు చేయించడంతోపాటు ట్యాంకర్ల ద్వారా కూడా సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రికి చెప్పారు. కొండపి నియోజకవర్గంలో లేటు ఖరీఫ్ సీజన్ వలన పూర్తిస్థాయి వివరాలను నిర్దేశిత యాప్‌లో నమోదు చేయలేకపోయామన్నారు. ఈ నెలాఖరుకు ఆ వివరాలను కూడా డేటా ఎంట్రీ చేస్తే కే.పీ.ఐలో జిల్లా ర్యాంకు మరింత మెరుగవుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## మీకు ఎలాంటి ఇబ్బంది రానివ్వను

**మొదటి పేజీ తరువాయి** ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వరావు, ఎంఈ ఏసయ్య, ఎంహెచ్‌వో వైష్ణవి, టీడీపీ నగర అధ్యక్షులు అధ్యక్షులు బండారు మదన్, డివిజన్ అధ్యక్షులు మేడికొండ మోహన్, బూత్ ఇంచార్జి బెజవాడ మురళి, జనసేన, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

# బీసీ-2 హాస్టల్‌లో జేసి, ఎమ్మెల్యే ఉగ్ర ఆకస్మిక తనిఖీ





కనిగిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని బీసి 2 బాలుర హాస్టల్ ను సోమవారం రాత్రి జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల పరిశీలించి సిబ్బందిని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు స్కూల్ విద్యార్థుల పేర్లు చేర్చి భోగస్ రిజిస్టర్ నమోదు చేస్తున్న హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం. వ్యక్తం చేసారు .ప్రస్తుతం హాస్టల్లో 23 మంది విద్యార్థులు ఉండగా రిజిస్టర్లు 75 మంది పేర్లు నమోదు చేయడంపై మండిపడ్డారు. ఇలా చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. రిజిస్టర్ లో ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల పేర్లు గుర్తించి చూపించాలని అయినా సిబ్బంది కోరడంతో వారు తెల్లముఖం వేశారు. అక్కడినుంచి కనిగిరి బీసీ వెల్ఫేర్ అధికారికి ఫోన్ చేసి మండిపడ్డారు. హాస్టల్స్ ని తనిఖీ చేయకుండా ఏం చేస్తున్నారని ఫోన్లో తమదైన శైలిలో హెచ్చరించారు. మంగళవారం వచ్చి రికార్డు తనపై తనిఖీ చేసి తమకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట కనిగిరి తాసిల్దార్ ఎం జయలక్ష్మి ఉన్నారు.



## హజ్ యాత్రికులకు అండగా ప్రభుత్వం

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హామీ
### రిమ్స్‌లో వైద్యపరీక్షలు, వ్యాక్సినేషన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : హజ్ యాత్రికులకు ప్రభుత్వం అన్నీ విధాలుగా అండగా ఉంటుందని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ప్రకాశం జిల్లా నుండి హజ్‌యాత్రకు వెళ్ళు ప్రయాణికులకు సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అర్హులైన వ్యాక్సినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ హజ్ యాత్రికులకు వేళ్ళు వారి కుటుంబసభ్యులకు భద్రత సూచనలు సలహాలు అందించారు. హజ్ యాత్రకు వెళ్ళు సభ్యులు ప్రతిఒక్కరు ప్రభుత్వం వారు సూచించిన విధంగా వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేసుకోవాల్సిందిగా కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం 60 మందికి వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, మేయర్ గంగాడ సుజాత, హజ్ స్టేట్ ఛైర్మన్ హుస్సేన్, డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాది, డాక్టర్ కమలశ్రీ, వ్యాధి నిరోధిక టీకాల అధికారి. డాక్టర్ మాణిక్యరావు సర్వజన సూపరింటెండెంట్ డాక్టర్ మాధవీలత, ఆర్.యమ్.ఓ. డాక్టర్ హకీమ్, డాక్టర్ హన్నా కీర్తన, డాక్టర్ హేమలత, డాక్టర్ సంతోష్, సర్వజ, ఆసుపత్రి సిబ్బంది, పి.పి.యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్తు అక్రమ వాడకంపై దాడులు

### 30 బృందాల తనిఖీలు - 37 మందిపై కేసులు
### రూ.4.67 లక్షల జరిమానా విధింపు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో అక్రమ విద్యుత్ వినియోగంపై విద్యుత్ శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. సోమవారం 30 బృందాలుగా విభజించిన విద్యుత్ సిబ్బంది మొత్తం 806 విద్యుత్ సర్వీసులను మెరుపు తనిఖీలు నిర్వహించినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో పలువురు వినియోగదారులు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని మొత్తం 37 మందిపై చర్యలు తీసుకుని రూ. 4.67 లక్షల జరిమానా విధించినట్లు ఆయన వెల్లడించారు. ఇకపై కూడా అక్రమ వినియోగం కొనసాగితే క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఇన్వెస్టిగేషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హైమావతి, కనిగిరి ఈఈ ఆర్. ఉమాకాంత్, విద్యుత్ ఏడీ డివి. కృష్ణారెడ్డి, ఏఈ జిలాని, విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ లతీఫ్, నియోజకవర్గ పరిధిలోని ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



# దూకుడు పెంచిన ఏసిబి

**మొదటి పేజీ తరువాయి** అధికార వర్గాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఎప్పుడు ఏసీబీ అధికారులు తలుపు తడుతారోనన్న ఆందోళనతో పలువురు అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పాతుకుపోయిన అవినీతిని నిర్మూలించాలనే లక్ష్యంతో ఏసీబీ అధికారులు ఫిర్యాదులు, నిఘా సమాచారాన్ని ఆధారంగా చేసుకుని దాడులు చేపడుతున్నారు. ఇళ్లలో, కార్యాలయాల్లో ఏకకాలంలో నిర్వహించిన తనిఖీలు అధికారులను షాక్‌కు గురిచేశాయి. ఉదయం విధులకు హాజరవ్వకముందే ఏసీబీ బృందాలు రంగంలోకి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ తనిఖీల్లో భారీగా నగదు, అక్రమ ఆస్తుల పత్రాలు, విలువైన వస్తువులు బయటపడుతున్నాయి. చట్టవిరుద్ధంగా కూడబెట్టిన సంపదను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. ఈ పరిణామాలు ఇతర శాఖల అధికారులకు హెచ్చరికగా మారుతున్నాయి. వరుస దాడులతో ప్రభుత్వ కార్యాలయాల్లో భయం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా లంచాల వ్యవహారాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు అప్రమత్తంగా మారారు. కొందరు అధికారులు తమ లావాదేవీలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ చర్యలతో ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. లంచం అడిగిన అధికారులపై ఫిర్యాదులు చేయడానికి పౌరులు ముందుకొస్తుండటం గమనార్హం. అవినీతిపై ప్రభుత్వం ఎలాంటి రాజీపడదన్న సంకేతాన్ని ఈ దాడులు బలంగా ఇస్తున్నాయని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఏసీబీ దాడులు మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అవినీతిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఏసీబీ తన కార్యాచరణను కొనసాగించనుంది. జిల్లావ్యాప్తంగా లంచగొండుల్లో ఈ దాడులు వణుకు పుట్టిస్తున్నాయి.

### అవినీతిపై ఏసీబీ ఉక్కుపాదం

జిల్లాలోనే కాదు, రాష్ట్రంలో అవినీతిపై ఏసీబీ ఉక్కుపాదం మోపుతూ కఠిన చర్యలు చేపట్టింది. లంచాల పాలన, అక్రమ లావాదేవీలపై ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు, విచారణలను వేగవంతం చేశారు. పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది లక్ష్యంగా ఉండటంతో శాఖల్లో భయభీతితో వాతావరణం నెలకొంది. లంచాలు స్వీకరించిన వారిపై సక్రియ దర్యాప్తులు, నగదు, కీలక పత్రాల స్వాధీనం తీసుకోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఏసీబీ స్పష్టమైన సంకేతం ఇచ్చింది: అవినీతికి పాల్పడితే ఎవరికీ మినహాయింపు ఉండదు. ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేసి సహకరించాల్సిన సమయం వచ్చిందని, అవినీతి పాలనపై ప్రభుత్వం కూడా నిబద్ధత చూపించాలని తెలిపింది.

### లంచాల సామ్రాజ్యం బట్టబయలు

వరుస ఏసీబీ దాడులతో జిల్లాలో లంచాల సామ్రాజ్యం బట్టబయలవుతోంది. వివిధ శాఖల్లోని కొందరు అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి అక్రమంగా లంచాలు వసూలు చేస్తున్నట్లు విజిలెన్స్, ఏసీబీ అధికారులు గుర్తించారు. ఫిర్యాదుల ఆధారంగా నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో భారీగా నగదు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ సేవలు అందించాలంటే లంచం తప్పనిసరి అన్న విధంగా వ్యవస్థ మారిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా అనుమతులు, బిల్లుల మంజూరు, బదిలీలు, పనుల ఆమోదాల్లో అక్రమాలు జరుగుతున్నట్లు తేలింది. లంచాల దందాలో మధ్యవర్తులు కీలక పాత్ర పోషిస్తున్నారని దర్యాప్తులో వెల్లడైంది. అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రజలు లంచాలు ఇవ్వకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, సమాచారం అందించిన వారి గోప్యత కాపాడుతామని ఏసీబీ అధికారులు తెలిపారు. అవినీతిరహిత పాలనకే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.

### ఫిర్యాదుల వెల్లువ

రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదుల వెల్లువ కొనసాగుతోంది. వివిధ శాఖల్లో లంచాలు, అవకతవకలపై ప్రజలు పెద్ద సంఖ్యలో అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అనుమతులు, బిల్లుల మంజూరు, సర్టిఫికెట్ల జారీ, బదిలీలు వంటి అంశాల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విజిలెన్స్, ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. పలు చోట్ల ఆకస్మిక దాడులు నిర్వహించి కీలక ఆధారాలు సేకరించారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.

### అధికార వర్గాల్లో భయం

అవినీతి కేసులపై జరుగుతున్న దాడులు, విచారణల నేపథ్యంలో అధికార వర్గాల్లో భయం నెలకొంది. లంచాలు, అక్రమ లావాదేవీలపై ఫిర్యాదులు పెరుగుతుండటంతో పలువురు అధికారులు అప్రమత్తమయ్యారు. ఆకస్మిక తనిఖీలు, నిఘా చర్యలతో శాఖలన్నింటిలోనూ కలవరం ఏర్పడింది. విజిలెన్స్, ఏసీబీ చర్యలు మరింత కఠినంగా ఉండటంతో విధుల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్న హెచ్చరికలతో అధికార వర్గాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఉబరైజేషన్‌పై శిక్షణ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఉబరైజేషన్ అనగా క్యాబ్ తరహా డ్రోన్ లను బుకింగ్ చేసుకునే సదుపాయం అని సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి తెలిపారు సోమవారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కాంపౌండ్ లో ఉన్న రేపల్లె అర్బన్ రైతు సేవ కేంద్రం నందు ఉబరైజేషన్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ లక్ష్మీ మాట్లాడుతూ రైతులు ఎవరైనా ఉబరైజేషన్ యాప్ ద్వారా ఎక్కడ నుంచైనా బుకింగ్ చేసుకునే సదుపాయం ఉన్నదని దాని వలన సమయము ఖర్చు తగ్గుతుందని తెలిపారు. అలాగే రైతులు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా వివిధ యంత్ర పరికరాలు అయినటువంటి హార్వెస్టర్లు ట్రాక్టర్లు డ్రోన్లు తదితర పరికరాలను కూడా సర్వీస్ కొరకు రిక్వెస్ట్ పెట్టుకోవచ్చని తద్వారా రైతులు సరైన సమయానికి వాటి యొక్క సర్వీసులను పొందుతారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అవ్వారు మహేష్ బాబు మాట్లాడుతూ రైతులందరూ కూడా ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా వివిధ రకాలైన ఈ పంట నమోదు ఒబరైజేషన్ ప్రోగ్రాం కొరకు సర్వీస్ రిక్వెస్ట్ పెట్టవచ్చును అలాగే రైతులే స్వయంగా పంట నమోదు చేసుకునే అవకాశం కూడా ఉన్నందువలన ప్రతి ఒక్క రైతు కూడా ఈ పంట నమోదుకు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరం ,చెరుకుపల్లి ,భట్టిప్రోలు, కొల్లూరు, నిజాంపట్నం ,మండల వ్యవసాయ అధికారులు రేపల్లె వ్యవసాయ విస్తరణ అధికారి ఎంపీఈవోలు వి ఏ ఏ లు. రైతులు డ్రోన్ సర్వీస్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.



## హెల్మెట్ వాడండి ప్రాణాలను కాపాడుకోండి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన అది ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుతుందని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. సోమవారం కర్లపాలెం స్థానిక రహదారి పై రెడ్ క్రాస్ వారు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ కర్లపాలెం మండల పరిధిలో ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో నేరాలు తగ్గాయని, అలాగే ప్రమాదాలు కూడా తగ్గించటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పరమానంద కుమార్ ,కోశాధికారి బుర్ల రాజేష్,సభ్యులు బి. విజయకుమార్. తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కారానికే పిజిఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్

కారంచేడు, మేజర్‌న్యూస్: దీర్ఘకాలిక భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిజిఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తుందని కారంచేడు తహసీల్దార్ నాగరాజు అన్నారు. మండల కేంద్రమైన కారంచేడు తహసీల్దార్ కార్యాలయం నందు సోమవారం పిజిఆర్ఎస్ రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ క్లినిక్ నందు మొత్తం రెండు అర్జీలు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది వీఆర్వోలు సర్వేయర్లు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## వికలాంగుల పాఠశాలకు 25 కేజీల రైస్ బ్యాగ్ వితరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల వారికి సోమవారం రోజు యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 25 కేజీల రైస్ బ్యాగ్ వితరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రభుత్వ ఉపాధ్యాయులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తోచిన రీతిలో సమాజానికి సేవలు అందిస్తూ పదుగురికి ఆదర్శ ప్రాయంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి, సభ్యులు మోహన్ కిషోర్ పాల్గొన్నారు.

# ఆటోవర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆటో వర్కర్లకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సోమవారం మండల కేంద్రంలో ఆటో వర్కర్స్‌తో ఖాసీం అధ్యక్షతన గ్రూప్ చర్చలు జరపడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ దేశములో వ్యవసాయ రంగం తర్వాత రోడ్డు ట్రాన్స్పోర్ట్ రంగంలో ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్లు ఉపాధి పొందుతున్నారని జిల్లా సిఐటి యుకార్యదర్శి రాయల మాలకొండయ్య అన్నారు. కేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మోటార్ సైకిల్ సవరణసట్టం 2023 తీసుకువచ్చి రవాణా రంగంపై బారాలు పెంచారని, మన దేశ మార్కెట్లో ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్లు నష్టపోయారని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తేవటం ద్వారా ఉన్న కార్మిక చట్టాలను సమాధి చేశారని, పనిగంట లకు పరిమితి లేదని, సంక్షేమ చట్టం గురించి ఊసే లేదని, యాక్సిడెంట్ జరిగితే డ్రైవర్లకు వైద్య సదుపాయం గురించి గానీ, మృతి చెందితే చట్ట ప్రకారం రావలసిన నష్టపరిహారంపై స్పష్టత లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో మదా ర్ ,సిద్దయ్య, నారాయణ, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి




బాపట్ల, మేజర్‌న్యూస్: భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణలో ఒక కీలక మైలురాయి అయిన వెట్టి చాకిరీ కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం,1976 అమలులోకి వచ్చి నేటికి జూబ్లీ సంవత్సరం పూర్తయింది అని బాపట్ల తాసిల్దార్ షేక్ సలీమా సోమవారం తెలిపారు. సందర్భంగా పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ బానిసత్వం అనే అమానుష వ్యవ స్థను రద్దు చేసి, కోట్లాది కార్మికులకు స్వేచ్ఛ, గౌరవం మరియు న్యాయాన్ని కల్పించడానికి భారత ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేసిం దని, ఈ చట్టం ప్రకారం వెట్టి చాకిరీ కార్మిక వ్యవస్థ పూర్తిగా నిషేధించబడిందన్నారు. ఈ ర్యాలీలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి పురుషోత్తం రావు, సిడిపిఓ పార్వతి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీమతి సాయి జ్యోతి, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) కోఆర్డినేటర్ బడుగు కిషోర్,సంస్థ సిబ్బంది నాగరాజు, మరియ జ్యోతి,రోజ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ప్రసాద్,షాడోస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సాల్మన్,డిబిఆర్ సి ప్రతినిధులు భగవాన్ దాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన పట్టణ ఎస్ఐ విజయ్‌కుమార్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్ పి. ఉమా మహేశ్వరరావు ఆదేశాల మేరకు, పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై విజయ్ కుమార్ సోమవారం గడియార స్తంభం వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో వాహనదారుల లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహన దారులకు అవగాహన కల్పించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాణాలకు రక్షణ కల్పిస్తాయని గుర్తుచేశారు. ముఖ్యంగా, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనికెల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ విక్టర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కారంచేడులో అగ్నిప్రమాదం

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు గ్రామంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో సోమవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల మేరకు పేరం అంజమ్మ నివాసంలో ఒక్కసారిగా టీవీ పేలి మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు అప్రమత్తమయ్యి మంటలను అదుపు చేశారు. ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. అప్రమత్తమైన విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామంలో విద్యుత్ సరఫరాలను నిలిపివేశారు అనంతరం సంఘటన స్థలానికి చేరుకొని ఘటనపై వివరాలను సేకరించారు.



## ఇష్టంతో కష్టపడి మంచి ఫలితాలు సాధించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి ఎస్ శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం యాజలి హైస్కూల్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో 30 రోజులపాటు 12 మండలాల నుంచి సుమారు 120 బాలికలకు 10 వ తరగతి ఎస్ ఎస్ సి రెసిడెన్షియల్ కొచ్చింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కోచింగ్ ను ఉపయోగించుకొని బాపట్ల జిల్లా లో 10 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి అగ్ర స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు శివబాబు,ప్రభాకర్ రావు,మనోరంజని,విజయశ్రీ,ప్రధానోపాధ్యాయురాలు బి.సుగుణమణి తదితరులు పాల్గొన్నారు



## 33 వ రోజుకు చేరుకున్న స్వాములకు సద్ది

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వర శివాలయంలో ఆలయ అర్చకస్వామి వాసుదేవశాస్త్రి ఆధ్వర్యంలో అందరివాడు అట్ల హరిబాబురెడ్డి దంపతులు అభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాముల ఆశీర్వాదాలు తీసుకొని స్వాములకు చద్ది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం స్వామి తదితరులు పాల్గొన్నారు



## ఆధార్ సేవలు ఉపయోగించుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆధార్ కార్డులలో చేర్పులు,మార్పులు ఉన్న ప్రజలు ఆధార్ సెంటర్ లను ఉపయోగించుకోవాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ జరుగుతున్న ఆధార్ సెంటర్ ను ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు సందర్శించి తగు సూచనలను చేశారు. మండల పరిధిలో ఉన్న అందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సవరణ ఉన్నట్టయితే వాటిని కూడా సరి చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల పరిధిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం దగ్గర, గణపవరంలో సచివాలయం ఈ రెండు చోట్ల ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయనకు తెలిపారు.

## నిరుపేద వృద్ధురాలికి సాయం



కర్లపాలెం, మేజర్ న్యూస్. శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, సోమవారంలో భాగంగా, కర్లపాలెం ఎం వి రాజుపాలెంలో నివసిస్తున్న ఓ వృద్ధురాలికి, పది కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్స శివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ, మావంతు సహాయంగా బియ్యము, దుప్పట్లు ,నిత్యవసర సరుకులు , అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పిట్టు శ్రీనివాసరెడ్డి, మంతెన సతీష్ కుమార్ రాజు, రాజశేఖర్, కృష్ణ కాంత్, కె వీరాంజనేయులు, శివకుమార్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ప్రకాశం మార్కాపురం బాపట్ల




## ఉపాధి హామీ పథకం సవరించాలి: సిపిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు మార్పును తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కేంద్ర ప్రభుత్వం 90 శాతం నుండి 60 శాతం వరకు నిధులు తగ్గించటాన్ని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకి 700 రూపాయలు వేతనం ఇవ్వాలని, వ్యవసాయ పనులు ఉన్నప్పుడు ఉపాధి పనులను వద్దు అనడాన్ని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలు పై పొమ్మనకొండ పొగ బెట్టే కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఏపీఓ కార్యాలయ వద్ద జరిగే నిరసన కార్యక్రమలలో భాగంగా బాపట్ల ఏ పీ ఓ కార్యాలయం సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మావిడిబత్తుల అశోక్, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే ఎలమంద నరసింహ మల్లేశ్వరరావు ఎలుక కొండలు, సాంబయ్య, కొండల్ రెడ్డి, వెంకటేశ్వర్లు,శాంసన్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాబ్ బుకింగ్ సలహాలో డ్రోన్ సేవలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగంలో వచ్చే నూతన శాస్త్రీయ సాంకేతికను రైతులు అందిపుచ్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలియజేశారు. సోమవారం పల్లపట్ల రైతు సేవా కేంద్రంలో కిసాన్ డ్రోన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రైతులు తమ ఆండ్రాయిడ్ ఫోన్లో యుజరై జేషన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఫోన్లో క్యాబ్ తరహాలో డ్రోన్ బుక్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దీనివలన రైతులకి సమయం, ఆదా అవుతుందని కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. రైతు సోదరులు సొంతంగా ఏపీ ఐఎంఎస్ యాప్ ద్వారా ఈ పంట నమోదు చేసుకోవచ్చని అన్నారు. రాయితీ మీద పురుగుమందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు . ఈనెల 20 వ తేదీలోపు ఈ పంట నమోదు కార్యక్రమం పూర్తి చేస్తామని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గోపి, రైతులు పాల్గొన్నారు.

## కోళ్లల్లో కొక్కెర వ్యాధికి టీకాలు వేయించుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: వాతావరణ పరిస్థితి దృష్ట్యా కోళ్లల్లో కొక్కెర వ్యాధికి టీకాలు వేయించుకో వాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బెల్లంకొండ నాంచారయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల మాట్లాడుతూ చిత్తూరు గోదావరి జిల్లాలో కోళ్లు వేల సంఖ్యలో చనిపోవడం జరుగుతుందని, చనిపోయిన కోళ్ల యొక్క రక్త నమూనాలను సేకరించి, పూణేలోని ల్యాబ్ కు పంపడం జరిగిందని ఫలితాలు కోసం నిరీక్షిస్తున్నామని, సాధారణంగా శీతాకాలంలో కోళ్లకు వచ్చే కొక్కిర వ్యాధిగా భావిస్తున్నామని, రైతులు తమ కోళ్లకు వచ్చే రాడికేట్ కొక్కెర వ్యాధికి వ్యాక్సిన్ ఆర్ డి కె ప్రభుత్వ పశువుల వైద్యస్ శాలలో అందుబాటులో ఉందని, రైతులు తమ కోళ్లకు ఉచితంగా వ్యాక్సిన్ వేయించుకోవాలని చనిపోయిన కోళ్లను బయట, చెరువులలో పడవేయకుండా పూడ్చి పెట్టి పైన బ్లీచింగ్ చల్లి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 11న పోషకాహార కిట్ల పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి టి బి ముక్త భారత్ అభియాన్ పౌష్టిక పోషకాహార కిట్ల పంపిణీ ప్రసిద్ధిగాంచిన రామానంద ట్రస్ట్ చీరాల వాడరేవు వారిచే ఈనెల 11న రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో పోషకా హార కిట్లు పంపిణీ చేస్తారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె వారిచే సంయుక్త నిర్వహణలో టి బి రోగులు కోసం రిజిస్టర్ చేయబడిన క్షయ వ్యాధి రోగిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేయబడునన్నారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు ప్రజా నాయకులు అనగాని శివప్రసాద్ ప్రారంభిస్తారని తెలిపారు. రేపల్లె ప్రాంతం లోని ఆర్ ఎన్ టి సి పి వారి దగ్గర రిజిస్టర్ చేయ బడిన 50 మంది రోగులకు అందించనున్నట్టు డాక్టర్ వీర రాఘవయ్య తెలిపారు.

# కనపాల రాజామ్యాథ్యు, పులివర్తి సోమయ్యలకు సత్కారం




కొల్లూరు, మేజర్ న్యూస్ మండల కేంద్రం మైన కొల్లూరు లోని గ్రూప్ 1.ఫలితాలలో సాధించి డిప్యూటీ కలెక్టర్ గాఎంపికైన కనపాల రాజా మ్యాథ్యు,గౌరవ డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్య లను ఆదిజాంబ సేవా సంఘం, ఎంప్లాయిస్ యూనియన్ ఘనంగా సత్కరించారు. తొలుత గౌడ పాలెం నుండి ద్విచక్ర వాహనాలు డబ్బులతో దళితవాడ వరకు యువత భారీగా ర్యాలీ నిర్వహించి వారిరువుకు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వారిరువురూ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కొల్లూరు దళితవాడ లోని బాప్టిస్ట్ చర్చి వద్ద ఆది జాంబవ సంఘం, ఎంప్లాయిస్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో అభినంద సభ నిర్వహించారు.ఈ సభలో పలువురు గ్రూప్ ఫలితాలు సాధించి డిప్యూటీ కలెక్టర్గా ఎంపికైన కనపాల రాజా మ్యాథ్యు, అదేవిధంగా కంప్యూటర్ విద్యపై వేలాది మంధి విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ ఇచ్చినందుకు గౌరవ డాక్టర్ అందుకున్న పులివర్తి సోమయ్యలు ఆదర్శం తీసుకొని యువత ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం కొల్లూరు గ్రామ పెద్దలు, యువత వారిరువురికి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఎంపికైన రాజా మ్యాథ్యు తల్లిదండ్రులు కనపల రోశయ్య, సంధ్య,ఆది జాంబవ సేవా సంఘం నాయకులు కొండూరు సురేష్, కొమ్మూరి సుబ్బారావు,చొప్పర చింతయ్య,కనపాల బాబు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పెదపూడి నాగేశ్వరరావు,ఎలవర్తి రమేష్, గొరికిపూడి శ్రీనివాసరావు, చొప్పర.కోటేశ్వరరావుగొరికపూడి యాకోబు, బుల్ల అబ్రహం, గొరిగపూడి ప్రసాదు, కుర్ర సత్యనారాయణ, గోగినేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య వాహనాలు ప్రారంభం



రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులకు ప్రభుత్వం ఎప్పుడు తోడుగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం పసుపు శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య వాహనా లను పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాంచారయ్య తో కలిసి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పశువులపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు సహాయంగా వైద్యానికి దూరంగా ఉన్న గ్రామాలకు ఈ వాహనాల ద్వారా పశు వైద్యాన్ని అందిస్తారని తెలిపారు. పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాంచారయ్య మాట్లాడుతూ నియోజక వర్గం పరిధిలో రెండు 1962 వెహికల్ సంచార పశు వైద్యశాల లు ను గ్రామాలలో ఉచిత పశు వైద్య సేవలు అందిచటానికి ఫిక్స్ డే విజిట్ లు కి వెళ్తున్న 2 వాహనాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు వాహనాలు ఏర్పాటు చేశామని తెలిపారు.కానీ చిన్న చిన్న కేసులు ( పారుడు, అల్లర్జీ ) కేసులు కూడా ఎమర్జెన్సీ కాకపోయినా కేసులు కూడా వెహికల్ కి వస్తున్నాయి దీనివలన అత్యవసర వైద్య సేవలు కోసం కేటాయించిన ఎం ఏ వి సి వెహికల్ సాధారణ కేసులు కి ఉపయోగిస్తున్న తరుణం లో అసలు నియోజకవర్గం లో ఎక్కడైతే అసలు పశువైద్య సేవలు అందుబాటులో లేని గ్రామాలను సెలెక్ట్ చేసి ప్రతి నెల అదే రోజున డాక్టర్ సిబ్బంది తో అక్కడే ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు సేవలు అందిస్తారని తెలిపారు. మండల పశువైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ హేమ ప్రియా, డాక్టర్ రంజిత, పారస్టాఫ్ దండుప్రోలు పిచ్చి య్య రేపల్లే పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ గేమింగ్ యాప్స్‌తో జాగ్రత్త: ఎస్ఐ మురళి



దర్శి, మేజర్‌న్యూస్: ఆన్లైన్ గేమ్స్ యాప్ తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఫోన్ వాడుతున్నప్పుడు ఏపీ ఫైల్స్ గాని థర్డ్ పార్టీ ఆప్స్ గాని ఇన్ స్టాల్ చేయవద్దని ఎస్ఐ ఎం.మురళి కోరారు. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే సైబర్ మోసం బాగా జరుగుతుందని సైబర్ మోసగాళ్లు పోలీస్ అని సిబిఐ డిపార్ట్మెంట్ అని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అని కోర్టు అధికారులమని చెప్పి మీ పిల్లలపై కేసు ఉంది- ఇప్పుడే అరెస్ట్ చేస్తున్నాం అని భయపెట్టి డబ్బులు దోచుకోవడమే డిజిటల్ అరెస్ట్ మోసం ఎస్ఐ ఎం. మురళి అన్నారు. పోలీసులు ఎప్పుడూ ఫోన్లో అరెస్టు చేయరని, వాట్సాప్ వీడియో కాల్ లో విచారణ చేయరని ఆయన పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు మీకు ఫోన్లు చేసి మీ పిల్లలపై కేసు నమోదు అయిందని మీకు చెప్పిన వెంటనే మీరు భయపడకుండా మీ పిల్లలకు ఫోన్ చేసి నిర్ధారించుకోవాలని, అలాగే దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయలని కోరారు. అపరిచిత వ్యక్తుల వీడియో కాల్స్ ఎత్తవద్దని, మీ బ్యాంకు వివరాలు ఎవరికీ కూడా చెప్పవద్దని కోరారు. ఒకవేళ మీరు సైబర్ క్రైమ్ బాధితులు అయితే 1930కి కాల్ చేయలని ఎస్సై మురళీ కోరారు.

## వక్ఫ్ ఆస్తులు ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోం

సూర్యప్రతినిధి, మార్కాపురం



ప్రతిదీ ప్రైవేటు పరం చేసే చంద్రబాబు సర్కార్ తాజాగా వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వపరం చేసి ఆపై ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తోందని వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్, జిల్లా అధ్యక్షులు షేక్ సుల్తాన్ బాషా విమర్శించారు. వక్ఫ్ ఆస్తులు కేవలం పేద ముస్లింల సంక్షేమానికి ఉద్దేశించినవి అని ఆయన పేర్కొన్నారు. అలాంటి ఆస్తులను ప్రైవేటు వ్యక్తులు తీసుకొంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వక్ఫ్ చట్టంలో వుంటే అందుకు భిన్నంగా ఏపీ సర్కార్ ఈ ఆస్తులను ప్రైవేటు వారికి ధారాదత్తం చేయడానికి ప్రయత్నించడం నేరపూరితమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న కూటమి సర్కార్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సివుందని ఆయన పేర్కొన్నారు. పేద ముస్లింలకు చెందిన ఆస్తులను ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకొనేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వంలో ఉన్న ముస్లిం మంత్రులతోపాటు ముస్లిం నేతలు తమ సమాజానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వారికి ధారాదత్తం చేయకుండా ఉండేందుకు వైసీపీ పెద్ద ఎత్తున్న పోరాటానికి సిద్ధమవుతోందని, ముస్లిం సమాజం తమతో కలసి నడవాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు.



## విద్యార్థుల స్పెషల్ ఆధార్ క్యాంప్

పర్చూరు, మేజర్ న్యూస్: మండలంలోని కళాశాలల, పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం స్పెషల్ ఆధార్ క్యాంప్.ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఐదు రోజులు పాటు ఈ స్పెషల్ ఆధార్ క్యాంపు, ఉప్పుటూరు, సచివాలయం, నూతలపాడు 2 సచివాలయం, పర్చూర్ 3 మూడు సచివాలయాల్లో స్పెషల్ ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు, ఈక్యాంపులో 15 నుంచి 17 సంవత్సరాల లోపు ఉన్న పాఠశాలల కళాశాలల విద్యార్థులు, మానిటరీ బయోమెట్రిక్ అప్డేషన్, అవసరం ఉన్నవారు స్పెషల్ ఆధార్ క్యాంపులో అప్డేట్ చేయించుకోవాలని. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఆయాలు గ్రామాల్లో ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా తెలియపరచాలని. విద్యార్థులు, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## సాయిబాబామందిరం వార్షికోత్సవం

చిన్నగంజాం, మేజర్ న్యూస్: కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని మున్నంవారిపాలెం రైల్వే గేట్ సెంటర్ నందుగల సాయిబాబామందిరంలో పదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.సోమవారం బాబా సచ్చరిత్ర పారాయణం, ఏకసప్తాహం ఉదయం 6 గంటల నుండి భక్తులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈరోజు బాబా మందిరంలో ఉదయం అభిషేకములు, పూజా కార్యక్రమాలతోపాటు విష్ణు సహస్రంనామం, లలితా సహస్రనామాలు నిర్వహిస్తారని ఆలయ నిర్వహకులు రాజు వెంకటేశ్వరరెడ్డి తెలియజేశారు. మధ్యాహ్నం అన్నదానకార్యక్రమం జరుగునని, భక్తులందరూ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించాలని ఆయన కోరారు.

## నేడు దర్శిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంలో మంగళవారం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈడిఏ సచ్చున్ కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 11కెవి ఆటోనగర్ ఫీడర్ లైన్ మెయింటెనెన్స్, ట్రాన్స్ఫార్మర్‌లకు ఎ.బి.స్విచ్‌లు ఏర్పాటు చేయు కారణంగా 11కేవీ లైన్ పరిధిలో ఉండే అద్దంకి రోడ్డు లోని సంస్కృతి స్కూల్, ఝాన్సీ కాలేజీ, ఆటోనగర్, గంగవరం రోడ్డు, సందువారిపాలెం, ఎస్సి కాలనీ, చింతల పాలెం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపవేయబడుతుందని ఎఈ సచ్చున్ కుమార్ కోరారు.

# బీసీ 2 హాస్టల్‌ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బీసి 2 బాలుర హాస్టల్‌ను సోమవారం రాత్రి జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల పరిశీలించి సిబ్బందిని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు స్కూల్ విద్యార్థుల పేర్లు చేర్చి భోగస్ రిజిస్టర్ నమోదు చేస్తున్న హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం. వ్యక్తం చేశారు. ప్రస్తుతం హాస్టల్లో 23 మంది విద్యార్థులు ఉండగా రిజిస్టర్లు 75 మంది పేర్లు నమోదు చేయడంపై మండిపడ్డారు. ఇలా చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. రిజిస్టర్‌లో ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల పేర్లు గుర్తించి చూపించాలని అయినా సిబ్బంది కొరడంతో వారు తెల్ల మొఖం వేశారు. అక్కడినుంచి కనిగిరి బీసీ వెల్ఫేర్ అధికారికి ఫోన్ చేసి మండిపడ్డారు. హాస్టల్స్‌ని తనిఖీ చేయకుండా ఏం చేస్తున్నారని ఫోన్లో తమదైన శైలిలో హెచ్చరించారు. మంగళవారం వచ్చి రికార్డు తనపై తనిఖీ చేసి తమకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట కనిగిరి తాసిల్దార్ ఎం.జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ స్పందన అందించాలనే లక్ష్యంతో 'మీ కోసం'

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించుటయే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజుతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని, జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను సవివరంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం విచారణ జరిపి సత్వర పరిష్కారం అందిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియజేస్తూ, అందిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు, సర్కిల్ అధికారులు, సబ్-డివిజన్ అధికారులకు బదిలీ చేసి, వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిలో నడవలేని స్థితిలో ఉన్న బాధితులకు పోలీస్ సిబ్బంది సహాయం అందించి, వారు స్వేచ్ఛగా తమ సమస్యలను తెలియజేసేలా ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాలు తదితర అంశాలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు లేదా సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా అందచేయవచ్చు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సిఐ సుబ్బారావు, త్రిపురాంతకం సిఐ అస్సాం, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 13 నుంచి16 వరకు ఉచిత వైద్య శిబిరం

◆ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఏలూరి

**సూర్యప్రతినిధి, మార్కాపురం**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదిదంపతులు భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి భక్తి శ్రద్ధలతో నడకదారిలో శ్రీశైలం చేరుకునే శివభక్తులకు మార్గమ ధ్యంలో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా సేవలందించేందుకు, మార్కాపురం జిల్లా దోర్నాల నుంచి శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం శ్రీమతి ఏలూరి లక్ష్మీదేవి స్మారకార్థం 'ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఈ నెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి, ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ "శివభక్తుల ఆరోగ్యం కాపాడటం కూడా శివసేవే అన్నారు. సేవే మార్గంగా ముందుకు సాగుతూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సేవలను భక్తులతో పాటు ప్రజలు కొనియాడుతున్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా అంతరాయం

చీమకుర్తి, మేజరన్యూస్: మండల పరిధిలో ఆర్.ఎల్.పురం విద్యుత్ సబ్ స్టేషన్ లో గల 11kv పెరల్ లైన్ నందు నూతన విద్యుత్ లైన్ వేయుచున్నారు కనుక 11కెవి పెరల్ ఫీడర్ లో ఉన్న అనగా ఆర్.ఎల్.పురం మరియు పులికొండ పరిశ్రమల వినియోగదారులకు మంగళవారం విద్యుత్ సరఫరాలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 17.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది. కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, విద్యుత్ శాఖ, చీమకుర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆలయ ముఖ మండపం నిర్మాణానికి రూ.1,01,116 విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం దేనువకొండ గ్రామానికి చెందిన అన్నా బత్తిన హనుమంతరావు రూ.1,01,116 విరాళం ను ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడుకు సోమవారం అందించారు.

# పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

లింగసముద్రం, మేజర్‌న్యూస్: రైతుల రెవిన్యూ కష్టాలకు ఫుల్ స్టాప్ పెట్టేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు. ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను లింగసముద్రంలో ఆయన రైతులకు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే కార్యక్రమంలో ఇష్టం వచ్చినట్లు రికార్డులు తయారుచేసి, రైతుల ందరికీ కొత్త సమస్యలు తెచ్చి పెట్టారని విమర్శించారు. అధికారులపై ఒత్తిడితెచ్చి రీ సర్వేను హడావుడిగా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను తీర్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే చెప్పారు. మొదటగా పాసుపుస్తకాలపై జగన్ ఫోటోను తొలగించి, రాజముద్రతో కూడిన పుస్తకాలను ప్రస్తుతం అందిస్తున్నామని చెప్పారు. అలాగే విస్తీర్ణంలో తేడాలు, ఆన్లైన్ సమస్యలు, రికార్డులను సరి చేయడం వంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలని, అంతకు మించిన సమస్యలను మాత్రమే సబ్ కలెక్టర్ కోర్టుకు వెళ్లేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. రెవిన్యూ అధికారులు ప్రస్తుత రీ సర్వే విషయంలో మరింత బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకతీతంగా రైతులందరికీ న్యాయం చేయాలని, సున్నితమైన సమస్యలను తన దృష్టికి వెంటనే తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ హనుమాయమ్మ, ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు, మండల ఎడ్యుకేషన్ అధికారి మాల్యాద్రి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ పార్టీ నాయకులు ఆడపా రంగయ్య, బింకం శేషయ్య, జంపాల శివ, మరియు కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నయనమనోహరం శ్రీవారి పుష్పయాగం




బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీ కోన కళాక్షేత్రంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పుష్ప యాగ శోభాయాత్ర శ్రీ సీతారామ కోలాటసమాజం వారి కోలాటం, భక్త జన సందోహంతో పుర వీధుల్లో సోమవారం వైభవంగా జరిగింది. అనంతరం రాత్రి శ్రీ వారి పుష్పయాగ మహోత్సవం అంగ రంగ వైభవం గా కోలాటం,నాద స్వరం, వేద పారాయణ, నృత్యం,అర్చనలతో సంపూర్ణ శాస్త్రోక్తంగా జరిగింది.నెమలికంటి హనుమంతరావు సారధ్యం లో పండిత శ్రీ మాన్ ముత్తేవి శ్రీనివాస శశికాంత్ యాగ్నీక పర్యవేక్షణ లో రొంపిచర్ల కేశవాచార్యులు, పరాశరం రఘు రామ్, గోపాలాచార్యులు,కౌండిన్య, సాయి వెంకట్, ప్రసాద్ స్వామి విఖనస మూర్తి, మణికంఠ, బండి రాంబాబు,కృష్ణ గౌడ్ బాలాజీ, అంజిరెడ్డి,నాళం శ్రీను,సుదర్శన్, రాజు, వేలాదిగా భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గిద్దలూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ ఫిర్యాదులను, వినతులను ఎమ్మెల్యేకు విన్నవించారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను అక్కడికక్కడే ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరిష్కరించారు. సమస్యల పరిష్కరించడానికి ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు.

## జాతీయ పురస్కారానికి ఎన్నికైన బియస్ నారాయణ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నందున కృష్ణా జిల్లా రెడ్డిగూడెం కు చెందిన మదర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు మల్లాడి ప్రసాదరావు స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు మీద జాతీయ సేవా పురస్కారం 2026కు ఎన్నిక చేయడం జరిగిందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఈ పురస్కారాన్ని 11వ తేదీ విజయవాడలోని ఆడిటోరియం నందు సినీ ప్రముఖుల చేతుల మీదుగా అందుకోవాల్సి ఉంది ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద చేస్తున్న కార్యక్రమాలకు గాను మరో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు మీద అవార్డ్ ఇవ్వాలని భావించి నన్ను 2026 కు ఎన్నిక చేసినందుకు మల్లాడి ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా పలు రకాల సేవలు చేస్తున్నందున అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా పురస్కారం అందిస్తున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు స్నేహితులు గౌరవ పెద్దలు అభినందించారు ఎం.ప్రసాద్ రావుకు బియస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.




## శ్రీశైలానికి పాదయాత్ర బయలుదేరిన శివ స్వాములు

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: ఆవుల రమేష్ ఆధ్వర్యంలో మాల ధరించిన శివ స్వాములు మహాశివరాత్రి పండగ సందర్భంగా శ్రీశైలానికి సోమవారం పాదయాత్రగా బయలుదేరారు. ఒంగోలు రంగా రాయుడు చెరువు దగ్గర బ్రహ్మంగారి ఆలయంలో ఉపాలయంగా ఉన్న ఏకాంబరేశ్వర స్వామికి శివ స్వాములు శివునికి ప్రీతికరమైన బిల్వదళాలతో శివ అష్టోత్తర పూజలను భక్తిశ్రద్ధలతో మంగళ హారతులు ఇచ్చి ఇరుముడితో స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు సేకరించారు. కుట్టు బోయిన కోటి యాదవ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలగ శివ స్వాములు, విడి స్వాములు కలిసి ప్రతి సంవత్సరం శివరాత్రి పండగకు ఒంగోలు నుండి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి పాదయాత్రగా వెళుతున్నామని ఆయన తెలిపారు.



## బాపట్లకు చేరుకున్న సిఐఎస్ఎఫ్ సైకిల్ యాత్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: వందేమాతరం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో వెస్టుబెంగాల్ నుంచి కొచ్చిన్ వరకు 28 రోజుల సైకిల్ యాత్ర సోమవారం సాయంత్రం బాపట్ల పట్టణానికి చేరుకుంది వారికి ఆర్డిఓ గ్లోరియ, ఎమ్మార్వో సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి, పుష్పగుచ్ఛం ఇచ్చి వారిని సాదరంగా స్వాగతం పలికారు.సముద్ర తీర ప్రాంత ప్రజలకు తీరప్రాంత భద్రత, మాదకద్రవ్యాల వినియోగం వల్ల నష్టాలపై అవగాహన కల్పిస్తూ సాగింది యాత్ర. కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఆర్డిఓ గ్లోరియా, ఎమ్మార్వో సలీమా పాల్గొన్నారు.

## గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తయారు చేయాలి

**- డిఎల్‌డిఓ కె.శ్రీనివాసులు రెడ్డి -**



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డిఎల్‌డిఓ కె.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సోమవారం ఏరువారిపల్లి గ్రామ పంచాయితీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐవిఆర్‌ఎస్ కాల్స్ గురించి ప్రజలకు సీఆర్పీలు ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. టాక్స్, నాన్-టాక్స్ వసూళ్లను 95.97శాతం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసి రెండు రోజులలో 100శాతం పూర్తి చేయాలన్నారు. స్వర్ణ పంచాయతీ మొబైల్ యాప్ ద్వారా మాత్రమే వసూళ్లు చేయాలని సూచించారు. హరిత రాయబారులకు పెండింగ్ ఉన్న జీతాలు చెల్లించాలని పిడిఓను ఆదేశించారు. గ్రామ సచివాలయం పరిధిలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిని సమీక్ష చేసి 956కి 399 మాత్రమే చేసారని తక్షణమే 100శాతం పూర్తి చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృధి అధికారి వేల్పుల రవి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ను కలసిన మోమిన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణం హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హస్సేన్ భాష గారిని మర్యాదపూర్వకంగా కలిసిన చీమకుర్తి ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మోమిన్,ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషనర్ డైరెక్టర్ కపిల్ భాష, స్టేట్ మైనారిటీ కార్యదర్శి పటాన్ హనీఫ్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన కదిరి పార్ధసారథి




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్యను మండలంలోని కదిరిబాబురావు విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్ధసారథి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో రామచంద్రయ్యను కదిరి పార్ధసారథి, కదిరి కృష్ణ కలిసి ఆరోగ్య విషయం అడిగి తెలుసుకుని అదేవిధంగా పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## విద్యాంజలి పోర్టల్‌పై అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి విద్యాభివృద్ధికి కృషిచేయాలని ఎంఇఓలు అన్నారు. సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాంజలి పోర్టల్ మీద ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు మాట్లాడుతూ పాఠశాలల్లో తాగునీరు, తరగతి గదుల నిర్మాణం, విద్యా వాలంటీర్ల నియామకం, విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యాంజలి పోర్టల్ నందు నమోదు చేయాలని దాతలు, కార్పొరేట్ సంస్థలు, సిఎస్‌ఆర్ నిధులు వినియోగించుకుని పాఠశాలల అభివృద్ధికి వసతుల కల్పనకు అవకాశం ఉంటున్నట్లు ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు అవసరమైన వసతులను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, పలువురు ప్రధానోపాధ్యాయులు, పియంసి ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా నారాయణస్వామి పల్లకీసేవ, గ్రామోత్సవం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు మొదటిరోజు సోమవారం శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామివార్ల పల్లకీసేవ, గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదాతలు గుత్తి వెంకటరాజా, బుజ్జమ్మ దంపతులు కుటుంబసభ్యులు దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసిన పల్లకీలో స్వామివార్లను ప్రతిష్ఠించి అనంతరం దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ అధ్వర్యంలో ఉభయదాతలచే అర్చకులు యం.ప్రసాదుశర్మ పూజలుచేసి పల్లకీసేవ నిర్వహించి అనంతరం మేళతాళాలు బాణసంచా పేలుళ్లతో మిట్టపాలెం, కోవిలంపాడు గ్రామాల్లో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదాతలు గుత్తివెంకటరాజా బుజ్జమ్మ దంపతులను దేవస్థానం స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఇఓ నరసింహాబాబు, ధర్మకర్త చినఆదినారాయణ, ఉభయదాతలు గుత్తి వెంకటరాజా దంపతులు, పంచాయతీ ప్రముఖులు అమడసాని బాలకేశవరెడ్డి, పి.నారాయణరావు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లోకి గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కీటక నాశిని 'టకాయ్' విడుదల

ఒంగోలు, మేజర్‌న్యూస్: గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కీటక నాశిని 'టకాయ్'ని విడుదల చేసింది. భారత్‌లోని ప్రముఖ వైవిధ్యభరితమైన అగ్రి, బిజినెస్ సంస్థల్లో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయ్‌ని మార్కెట్‌లోకి వదిలారు. జపాన్‌కు చెందిన ఐఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాప్రిన్ టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనిని నాట్లు వేసిన 15-30 రోజుల తర్వాత ఒకసారి, మళ్లీ 40-60 రోజుల తర్వాత 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుంది. మొక్క జొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ మరియు చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉంది. గోద్రేజ్ ఆగ్రోవెట్ ఎండీ, సీఈఓ సునీల్ కటారియా మాట్లాడుతూ భారతీయ వరి రైతు విజయం అనేది సమర్థవంతమైన తెగుళ్ల నివారణపైనే ఆధారపడి ఉంటుంది. టకాయ్ ద్వారా మేము వరి రైతులకు తమ పంటలను తెగుళ్ల నుండి రక్షించుకునేలా చేయడమే కాకుండా, వేగవంతమైన నియంత్రణను, సుదీర్ఘ కాలం పాటు పని చేసే పరిష్కారాన్ని అందిస్తున్నామని తెలిపారు. తద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, రైతు అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ద్వారా మరింత ఉత్పాదకత కలిగిన, స్థితిస్థాపకత గల, స్థిరమైన వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి కంపెనీ కృషి చేస్తోందన్నారు.




## నందనవనంలో ఉచిత పశు వైద్య శిబిరం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం రైతు సేవ కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ పశు గంగా అభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకల్ ఆధ్వర్యంలో మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనను మార్కాపురం జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కె.రాఘవయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పశు గంగ అభివృద్ధి సంస్థ వారు లేక దూడల ప్రదర్శన ప్రాముఖ్యత లింగ నిర్ధారిత వీర్య నాళికల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశుపోసకులకు మినరల్ బ్లాక్ లివర్ టానిక్ తదితర మందులు పంపిణీ చేయడం జరిగింది 54 లేగ దూడలకు పరీక్షలు నిర్వహించి వాటిలో నాణ్యమైన మూడు దూడల రైతులకు బహుమతులు అందజేయడం జరిగింది. ప్రతి రైతులందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఒంగోలు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, హనుమంతునిపాడు, కనిగిరి, సిఎస్‌పురం అసిస్టెంట్ డైరెక్టర్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్, పశువైద్యాధికారులు రాజశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్, సాహెబ్, మున్ని, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు పచ్చున ఖతీజ, ఏహెచ్‌ఏలు దొడ్డ నాగేశ్వరరావు, రసూల్, గోపాలమిత్ర నాసరయ్య, ఎర్రయ్యలు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలే పునాది



పామూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నా పార్టీ పునర్నిర్మాణం జరగాలన్నా గ్రామ కమిటీలే కీలకమని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి పంచాయతీలోని భూమిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ కమిటీల ఏర్పాటు కోసం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్సీపి అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో గ్రామ కమిటీతో పాటు మరో ఏడు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. 2029 విజయమే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలుపెట్టాలని జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే దిశగా పార్టీ శ్రేణులు కదలాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, పుట్లూరి రవీంద్రారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, ఎలిక అచ్చయ్య, తేలుకుట్ల శ్రీను, బడే తదితరులు పాల్గొన్నారు.



## వలసలు ఆపాలంటే 200 రోజులు పని ఇవ్వాలి

### వీబీజీ రామ్‌జీ చట్టం రద్దు చేయాలి

పామూరు, మేజర్‌న్యూస్: ఉపాధి కూలీలకు నష్టం చేసే వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఉపాధి హామీ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఏపీవో మాలాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించి వలసలను ఆపాలి అన్నారు. పని అడిగిన ప్రతి ఒక్కరికీ 200 రోజులు పనిదినాలు ఇవ్వాలని రోజు కూలి రూ.700 చెల్లించాలన్నారు. వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరిగితే వడ్డీతో చెల్లించాలన్నారు. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని కోరారు. ఉపాధి హామీలో యంత్రాలు కాంట్రాక్టర్లను నిషేధించాలన్నారు. 100 రోజుల పని పూర్తిచేసుకున్న ప్రతి కూలీకి పథకంలో చూపిన విధంగా పనిముట్లు ఇవ్వాలి అన్నారు. పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ఎండాకాలంలో మజ్జిగ సరఫరా తప్పనిసరిగా కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. వడదెబ్బపాలైతే కోలుకునే వరకు ఉపాధి వేతనాలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు పాలపర్తి మస్తాన్‌రావు, వజ్రాల సుబ్బారావు, ఇర్రి రమణారెడ్డి, రాగిపాటి సూరిబాబు, మహేష్, షేక్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.